

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం 2 ఆగస్టు 2026 పేజీలు : 8


## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' (పీఏసి)తొలి సమావేశం



పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘ చర్చ

తలమడుగు (కజ్జర్ల)లో 800 ఎకరాల్లో వర్సిటీ ఏర్పాటుకు ప్రతిపాదన

'కుప్టి ప్రాజెక్ట్' సామర్థ్యం 6.5 టీఎంసీలకు పెంచాలని సమావేశంలో తీర్మానం

# ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి



ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించి యావత్ ఆటో డ్రైవర్లకు ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న జీవన వ్యయం, తగ్గుతున్న ఆదాయం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా పలువురు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుంది

కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం



భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది. ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాము



ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

అధికారులపై మండి పడ్డ ప్రజాప్రతినిధులు

సభలో స్పృహ కోల్పోయిన సూపర్వైసర్

# తల్లిపాలే శిశువు తొలి రక్షణ

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి**



**మంచిర్యాల, ఆగస్టు 1:**శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలతో పాటు తల్లి ఆరోగ్య పరిరక్షణకు తల్లిపాలే అత్యంత విలువైన ఆహారమని, ప్రతి తల్లి శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడమే కాకుండా అంటువ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని చెప్పారు. జననం అనంతరం మొదటి గంటలోనే తల్లిపాలు ఇవ్వడం అత్యంత ముఖ్యమని, తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు. అనంతరం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలు, తల్లులు, కుటుంబ సభ్యులకు విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో తల్లి--శిశు ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలపై కూడా ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, చెన్నూరు, కోటపల్లి ప్రాంతాల్లో డాక్టర్ అరుణశ్రీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సమన్వయంతో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌వోలు నాందేవ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, శ్రీమతి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బీజేపీ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఆగస్టు 6--14 పాదయాత్రలు

**సెప్టెంబర్ 1న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్**




**మంచిర్యాల, 1,ఆగస్టు (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14 వరకు నిర్వహించే పాదయాత్రలను, సెప్టెంబర్ 1న చేపట్టనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో సిపిఐ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలవేన శంకర్ మాట్లాడుతూ, నేడు భారతదేశం ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉందన్నారు. గత దశాబ్ద కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. దేశం ప్రస్తుతం పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, విస్తరిస్తున్న ఆర్థిక అసమానతలు, బలహీనపడుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, కుంచించుకుపోతున్న ప్రజాస్వామ్యం, పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలు వంటి తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. ఈ సమస్యలపై ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పుడల్లా సమాధానాలు చెప్పకుండా చర్చను ఇతర అంశాల వైపు మళ్లిస్తున్నారని విమర్శించారు. సామాన్య ప్రజల రోజువారీ సమస్యలను పరిష్కరించాల్సిన బదులు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు మతపరమైన ధ్రువీకరణ, భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రచారం, కృత్రిమ వివాదాలను సృష్టిస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి మతాన్ని ఉపయోగిస్తున్నారని, ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు ద్వేష రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు సమాజంలో విభజనను పెంచుతున్నారని అన్నారు. దేశ యువత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కలవేన శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. పోటీ పరీక్షల కోసం యువత ఏళ్ల తరబడి కష్టపడి సిద్ధమవుతున్నప్పటికీ నియామక ప్రక్రియల్లో తీవ్ర జాప్యం, పరీక్షల రద్దు, వరుస ప్రశ్నాపత్రాల లీకేజీలు, ఖాళీలను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కారణంగా యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందన్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన యువత, నిరుద్యోగుల ఉద్యమం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు, రైతులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 6 నుంచి 14 వరకు దేశవ్యాప్తంగా చేపట్టనున్న పాదయాత్రల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ పార్టీ చేపట్టనున్న ఉద్యమ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి, మేకల దాసు, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, కే. వీరభద్రయ్య, బొల్లం పూర్ణిమ, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్, కలిందర్ అలీ ఖాన్, దాగం మల్లేష్, చిప్ప నరసయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీసీ క్వారీ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మేయర్ దర్శి మధుకర్



**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల శాసన సభ్యులు శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు, ఆదివారం నిర్వహించనున్న ఏసీసీ క్వారీ జాతరకు సంబంధించిన ఏర్పాట్లను మంచిర్యాల నగర మేయర్ దర్శి మధుకర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 38వ డివిజన్ కార్పొరేటర్ పూదరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగయ్య, ఏసీపీ, సీఐతో పాటు పోలీసు అధికారులు పాల్గొని జాతర ఏర్పాట్లను సమీక్షించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మేయర్ సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి, జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం

**గర్భిణులు, బాలింతలు, మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన**



**మంచిర్యాల, ఆగస్టు 1 (ప్రజాజ్యోతి):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రోగ్రామ్ అధికారి సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, కిశోర బాలికలు, తల్లులు, బాలింతలు తదితర మహిళలకు తల్లిపాల ప్రాముఖ్యత, శిశువుకు తొలి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, తల్లి-బిడ్డ ఆరోగ్య సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పాత మంచిర్యాల వైద్యాధికారి డా. అశోక్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాందేవ్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస రావు, స్థానిక కార్పొరేటర్ నంబయ్య, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్‌తో పాటు పలువురు ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వ్యాఖ్యలను వక్రీకరించడం దురదృష్టకరం

## వొడ్నాల శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేసిన వ్యాఖ్యలను ఉద్దేశపూర్వకంగా వక్రీకరించి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం బీఆర్ఎస్ దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. ఎన్‌హెచ్-363 దుబ్బపల్లి సర్వీస్ రోడ్డులో దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, సమస్య తీవ్రతను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పనులు మంజూరు చేయించాలనే ఉద్దేశంతోనే మంత్రి వివేక్ వెంకటస్వామి ఫోటోలు తీయాలని సూచించారని, ఆ వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. భరత్‌నగర్, దుబ్బపల్లి సర్వీస్ రోడ్డుపై ప్రతి వర్షాకాలంలో సమస్య పునరావృతమవుతోందని, గతంలోనే మంత్రి ఎన్‌హెచ్ఏఐ అధికారులకు లేఖ రాసినా పనులు ప్రారంభం కాలేదన్నారు. సర్వీస్ రోడ్డు, బాక్స్ కల్వర్ట్, లైటింగ్ పనులను త్వరగా ప్రారంభించేలా మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. అధికార ప్రతినిధి మొట్టే సుధాకర్, మాజీ జెడ్పీటీసీ యాకూబ్ ఆలీ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పోలం సత్యనారాయణ, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, గోపు రాజం, ఏల్పుల సత్యనారాయణ, బొద్దుల ప్రేమ్ సాగర్, కునారపు శివ, పైడాకుల శ్రీనివాస్, రాపాక రాజు, భైర మల్లేష్, వెనిగల శ్రీనివాసరావు, గుర్రం అనిల్ కుమార్, దాముక రమేష్, ఆలేటి వెంకటేశ్, నేరెళ్ల చంద్రయ్య, పందిరి లింగయ్య, కనుకుంట్ల కనకయ్య, కనకం వెంకటేష్, మస్కం సంపత్, రంజిత్ కుమార్, పోగుల లచ్చులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలో సింగరేణిలోనే శ్రీరాంపూర్ ఏరియా నంబర్--1

**64.30 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని ముందస్తు ప్రణాళికలతో అధిగమిస్తాం**

**శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్**



**మంచిర్యాల, 1,ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని అన్ని భూగర్భ, ఉపరితల గనులు బొగ్గు నాణ్యతలో 80 శాతం గ్రేడ్ సంతృప్తి సాధించి, సింగరేణి సంస్థలోనే శ్రీరాంపూర్ ఏరియా ప్రథమ స్థానంలో నిలిచిందని ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, నాణ్యత, ఉత్పత్తి, భద్రత, ఉద్యోగుల సంక్షేమం తదితర అన్ని రంగాల్లో శ్రీరాంపూర్ ఏరియా అత్యుత్తమ పనితీరు కనబరుస్తోందని అన్నారు. జూలై నెలకు నిర్దేశించిన 4 లక్షల 11 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 2 లక్షల 37 వేల 407 టన్నుల ఉత్పత్తి నమోదైనట్లు తెలిపారు. భూగర్భ గనుల్లో ఎస్ఆర్‌పీ--1 గని 104 శాతం, ఆర్కే--7 గని 100 శాతం ఉత్పత్తి సాధించగా, ఆర్కే న్యూ టెక్ గని 94 శాతం, ఎస్ఆర్‌పీ--3, ఐకే--1ఏ గనులు లక్ష్యానికి అతి చేరువలో నిలిచాయని చెప్పారు. మొత్తంగా భూగర్భ గనులు 95 శాతం ఉత్పత్తి సాధించి మెరుగైన పనితీరును ప్రదర్శించాయని తెలిపారు .జూన్ నెలలో ఎస్ఆర్‌పీ ఓపెన్‌కాస్ట్‌లో రెండో కాంట్రాక్టు ప్రారంభం కావడంతో ఉత్పత్తి మెరుగుపడిందని, అయితే జూలై చివరి వారంలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఉత్పత్తిపై కొంత ప్రభావం పడిందన్నారు. అలాగే ఇందారం ఓపెన్‌కాస్ట్‌లో జూన్ 25న కొత్త కాంట్రాక్టర్‌కు అవగాహన ఒప్పందం (ఎంఓయూ) అందజేసిన నేపథ్యంలో మరో కొద్ది రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. దీంతో అక్కడ ఓవర్‌బర్డెన్ తొలగింపు పనులు వేగవంతమై బొగ్గు ఉత్పత్తి కూడా పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64 లక్షల 30 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని ఈసారి ముందస్తు ప్రణాళికలు, సమర్థ నిర్వహణతో తప్పకుండా అధిగమిస్తామని జీఎం మునిగంటి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అన్ని ఓపెన్‌కాస్ట్ గనుల్లో నీటి పంపింగ్ వ్యవస్థలను బలోపేతం చేశామని, భూగర్భ గనుల్లో రక్షణ చర్యలను మరింత కట్టుదిట్టం చేశామని తెలిపారు .ఇటీవల ఆర్జీ--1లో నిర్వహించిన 56వ వార్షిక భద్రతా పక్షోత్సవం--2025 బహుమతు ల ప్రదానోత్సవంలో శ్రీరాంపూర్ ఏరియా గనులు వివిధ విభాగాల్లో ఏకంగా 19 బహుమతులు సాధించడం ఏరియాకు గర్వకారణమని అన్నారు. ఎస్ఆర్‌పీ--3, ఆర్కే--7, ఆర్కే--5 భూగర్భ గనులతో పాటు ఎస్ఆర్‌పీ ఓపెన్‌కాస్ట్ గనులు కూడా పలు విభాగాల్లో అవార్డులు దక్కించుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎస్ఆర్‌పీ--3 గని ప్రథమ బహుమతి సాధించి శ్రీరాంపూర్ ఏరియాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. అన్ని గనుల్లో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఏజెంట్లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి శ్రీరాంపూర్ ఏరియా యాజమా న్యం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని జీఎం తెలిపారు. మెడికల్ ఇన్వాలిడేషన్ పొందిన ఉద్యోగుల వారసులకు ఇప్పటివరకు 3,856 మందికి ఆధారిత ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. అలాగే 281 మంది ఉద్యోగులకు ఎల్ఎస్‌పీ చెల్లింపులు, 30 మంది ఉద్యోగులకు ఎంఎంసీ ప్రయోజనాలు అందజేసినట్లు చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన 9,773 మంది ఉద్యోగులకు సీపీఆర్ఎంఎస్ పథకం కింద వైద్య కార్డులు అందజేసి ఆరోగ్య భద్రత కల్పించినట్లు తెలిపారు .అదేవిధంగా ఏరియాలో నాణ్యత, ఉత్పత్తి, భద్రత, ఉద్యోగుల సంక్షేమం అనే నాలుగు ప్రధాన అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి శ్రీరాంపూర్ ఏరియాను సింగరేణిలో అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలబెడతామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పరిశీలించిన మంత్రులు

**-స్వాగతం పలికిన కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాలరూరల్ ఆగస్టు01(ప్రజాజ్యోతి)** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీటి ప్రవాహం, ప్రాజెక్టు నీటి మట్టం, నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించేందుకు రాష్ట్ర నీటి పారుదల, ఆహార--పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం మంచిర్యాల జిల్లాకు విచ్చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్‌తో పాటు పలువురు అధికారులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని వర్షాల పరిస్థితులు,ప్రాజెక్టు నీటి నిల్వలపై మంత్రులు అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# ఉద్యోగుల సేవలు సమాజానికి ఆదర్శం

**టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**ఉద్యోగిని శ్రీమతి లెక్కల శ్రీదేవికి టీఎన్జీవో జిల్లా కమిటీ ఘన సన్మానం**



**మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి):** అటవీ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి లెక్కల శ్రీదేవిని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు తమ సేవల ద్వారా ప్రజలకు, శాఖకు చేసిన కృషి చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. శ్రీమతి లెక్కల శ్రీదేవి అటవీ శాఖలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి సహోద్యోగుల ప్రశంసలు పొందారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. టీఎన్జీవో జిల్లా కమిటీ తరఫున శ్రీమతి శ్రీదేవికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొద్దు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, శివప్రసాద్, నరేందర్, కేజీపీ రాణి, సంయుక్త కార్యదర్శులు సునీత, పద్మలత, ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్‌తో పాటు టీఎన్జీవో నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు విశిష్ట సేవలు అందించిన డా. డబ్ల్యూ.జి. ప్రసన్నకుమార్‌కు సన్మానం

## పాల్గొన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికారులు
## పర్యావరణహితంగా ఆదర్శ వీడ్కోలు కార్యక్రమం



**మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వ గ్రీన్ కోర్ రాష్ట్ర డైరెక్టర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పి సి బి ) సీనియర్ సోషల్ సైంటిస్ట్, ప్రముఖ పర్యావరణవేత్త డా. డబ్ల్యూ.జి. ప్రసన్నకుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా హైదరాబాద్‌లోని కాలుష్య నియంత్రణ మండలి ఆడిటోరియంలో శుక్రవారం రాత్రి పర్యావరణహితంగా ఘన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అధికారులు, పూర్వ సహచరులు, శ్రేయోభిలాషులు హాజరై ఆయనకు ఘనంగా సన్మానం చేసి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ జి. రవి (ఐఏఎస్), సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ బి. రఘు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ పర్యావరణ పరిరక్షణ, పర్యావరణ విద్య, గ్రీన్ కోర్ కార్యక్రమాల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన సేవలు పర్యావరణ రంగానికి ఆదర్శప్రాయమని ప్రశంసించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పనిచేసిన ప్రస్తుత, పూర్వ జిల్లా పర్యావరణ విద్య సమన్వయ అధికారులు, సైన్స్ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, ఇతర ప్రభుత్వ శాఖల ప్రతినిధులు పాల్గొని ఆయనతో తమ అనుబంధాన్ని



గుర్తు చేసుకున్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణలో ఆయన చేసిన కృషి విశేషమన్నారు. అదేవిధంగా పలువురు ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌తో పాటు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి వారి జీవితాలకు దిశానిర్దేశం చేసిన గొప్ప గురువుగా డా. ప్రసన్నకుమార్ సేవలను వక్తలు ప్రశంసించారు. తెలంగాణ గర్వించదగ్గ వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో మంచిర్యాల జిల్లా పూర్వ గ్రీన్ కోర్ సమన్వయాధికారి గుండేటి యోగేశ్వర్ కీలక పాత్ర పోషించారు. రాష్ట్రవ్యాప్తంగా అధికారులను సమన్వయం చేయడంతో పాటు ఐదు అడుగుల మెగా సన్మాన పత్రాన్ని రచించి, కూర్చి, సభలో పఠించి కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించి తన గురువుపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పూర్వ డైరెక్టర్ డా. రవీందర్, పీసీబీ ప్రాజెక్టు ఆఫీసర్ డా. నాగేశ్వరరావు, గ్రీన్ కోర్ రాష్ట్ర ప్రాజెక్టు అధికారులు విద్యాసాగర్, రాధిక, రాజేందర్, రాజశేఖర్, డా. ప్రసన్నకుమార్ జీవిత భాగస్వామి డా. సుమమాలిని, డా. స్మితి, డా. రాజేష్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి గుండేటి యోగేశ్వర్, ధర్మేందర్, కంటె నర్సయ్య, భాస్కర్, మోహన్‌రావు, టి. మాధవి, ఎన్. మాధవరెడ్డి, శాంతికుమార్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పర్యావరణ విద్య, సైన్స్, కాలుష్య నియంత్రణ మండలికి చెందిన అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై డా. డబ్ల్యూ.జి. ప్రసన్నకుమార్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు.

# జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం



**మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన దొంతినేని వెంకటేశ్వరరావు వారి సతీమణి శ్యామలను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై దంపతులను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జిల్లా పంచాయతీ అధికారిగా వెంకటేశ్వరరావు సమర్థవంతంగా విధులు నిర్వహించి జిల్లాలో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని కొనియాడారు. ఎన్నికల నిర్వహణలో జిల్లా పంచాయతీ అధికారిగా ఆయన పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో చూపిన అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, ఆనందంగా, నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, తిరుపతి, రాంకుమార్, శివప్రసాద్, నరేందర్, కేజియా రాణి, సంయుక్త కార్యదర్శులు సునీత, పద్మలత, ప్రభు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్, కార్యదర్శి అజయ్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొని వెంకటేశ్వరరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీకి బేషరతుగా కేటాయించాలి

**తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్**

**శ్రీరాంపూర్‌లో జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట ఐఎన్‌టీయూసీ భారీ ధర్నా**






**మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణి కాలరీస్ కంపెనీకి బేషరతుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో శనివారం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. సింగరేణి భవిష్యత్తు, కార్మికుల ఉద్యోగ భద్రత, కొత్త ఉపాధి అవకాశాల పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంస్థ భవిష్యత్తుకు అత్యంత కీలకమని అన్నారు. ఈ బ్లాక్ సింగరేణికి దక్కితే సంస్థ ఉత్పత్తి సామర్థ్యం పెరగడంతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కార్మికుల భవిష్యత్తు మరింత భద్రంగా మారుతుందన్నారు. మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే వరకు ఉద్యమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ విరమించబోమని, అవసరమైతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఐఎన్‌టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ శెట్టి నరేందర్ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ భూగర్భ గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులు, ఇతర విభాగాల నుంచి కార్మికులు, నాయకులు భారీ ర్యాలీగా జనరల్ మేనేజర్ కార్యాలయానికి చేరుకుని ధర్నాలో పాల్గొన్నారు. ధర్నా అనంతరం కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేసి, కేంద్ర ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను బలంగా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు సి.హెచ్. భీమ్‌రావు, గరిగ స్వామి, పి. తిరుపతి రాజు, పేరం రమేష్, జీవన్ జోయల్, ఏ. రవీందర్ రెడ్డి, ల్యాగల శ్రీనివాస్, పి. మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్‌రావు, బ్రాంచ్ నాయకుడు చంద్ర మోహన్‌తో పాటు వివిధ గనులు, విభాగాల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, ఐఎన్‌టీయూసీ శ్రేణులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

## హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

## ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణప్

**మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి):**ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రాంతంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ జెండాను ఆవిష్కరించి యావత్ ఆటో డ్రైవర్లకు ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న జీవన వ్యయం, తగ్గుతున్న ఆదాయం, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగా పలువురు ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మరణాలను ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా జరిగే లి"ప్రభుత్వ హత్యలు"లిగా భావిస్తున్నామని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు అనేక సమస్యలతో సతమతమవుతున్నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని, సమస్యల నుంచి పారిపోవడం కాకుండా ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ప్రతి ఆటో డ్రైవర్ ధైర్యంగా ముందుకు వచ్చి తన హక్కుల కోసం ప్రశ్నించాలని కోరారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, 50 సంవత్సరాలు పూర్తి చేసిన ఆటో డ్రైవర్లకు నెలకు రూ.6,000 పెన్షన్ అందించాలని, రూ.1,000 కోట్ల నిధులతో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వాహనాల ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్



ఫీజులను ప్రభుత్వం భరించాలని, మహాలక్ష్మి పథకం ప్రభావంతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లకు రోజుకు రూ.500 చొప్పున నెలకు రూ.15 వేల జీవనభృతి ఇవ్వాలని, ఆటో డ్రైవర్లు మరియు వారి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించాలని కోరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఆటో వెల్ఫేర్ బోర్డు, ఆటో నగర్‌లు, ఇంటి స్థలాల ఏర్పాటు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ గా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.డి. షఫీ, జిల్లా ప్రధాన కార్యదర్శి తగరం శ్రీనివాస్, 246/21 పట్టణ అధ్యక్షుడు కల్వాల అంజయ్య, నాయకులు హుస్సేన్ భాయ్, పల్లపు శ్రీనివాస్, రాజిరెడ్డి, అనంతుల మహేష్, అజీముద్దీన్, రాజుగారి మహేష్, తాజ్‌బాబా, స్టాలిన్, ముదాం సత్తి, డి. రమేష్, సీహెచ్. సురేష్, ఎం.డి. అలీ, ఎస్.కే. ముర్తాజా, బి. సురేష్, యు. సంపత్, బింగి నరేష్, డి. శివ, ఏ. సంతు, సీహెచ్. నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో "జై హెచ్ఎంఎస్ జై కార్మిక ఐక్యత" అంటూ నాయకులు, ఆటో డ్రైవర్లు నినాదాలు చేశారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ లక్ష్యం

## డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ ఆగష్టు 1 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పేర్కొన్నారు. శనివారం ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఒక్క అర్హులైన ఓటరు కూడా తమ హక్కును కోల్పోకుండా చూసేందుకు నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగాలు, ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారి వివరాలను సేకరించి, వారికి సమాచారం అందిస్తూ ఎస్ఐఆర్‌లో పేర్లు నమోదయ్యేలా చూడాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉండటం వల్ల నిర్లక్ష్యంతో చాలామంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, అటువంటి వారిపై పార్టీ ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఈ దిశగా బీఎల్ఏలు, మండల కోఆర్డినేటర్లు, బీఎల్‌వోలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, రాజంపేట ఉప సర్పంచ్ జావిద్, పార్టీ నాయకులు సిడం తిరుపతి, రాముతో పాటు బీఎల్ఏలు, ఎస్ఐఆర్ మండల కోఆర్డినేటర్లు, బీఎల్‌వోలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తాము

## ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

## అధికారులపై మండి పడ్డ ప్రజాప్రతినిధులు

## సభలో స్పృహ కోల్పోయిన సూపర్వైసర్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగష్టు 1 ,( ప్రజాజ్యోతి )**నిర్మల్ జిల్లా లోని కుభీర్ మండలంలో అధికంగా గిరిజన ప్రజలు నివసిస్తున్నారు దింతో ఏదైనా అనుకోకుండా వ్యాధులు ప్రభాలిస్తే వారికి మెరుగైన వైద్య సేవలు అందకుండా పోతున్నాయని మండల ప్రజలు శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే కు ప్రజా ప్రతినిధులు తెలపడంతో ఎమ్మెల్యే ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి 30పడకల అస్పత్రి మంజూరు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. దింతో మండలానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతోఇక్కడి ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ప్రమాదాలు జరిగిన గంటకు బైంసా నుంచి వచ్చే సరికి పరిస్థితి విషమించి ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులు ఉన్నాయన్నారు.ముందుగా వ్యవసాయ శాఖ సంబదించిన సమాచారాన్ని మండల వ్యవసాయ అధికారి సారిక తమ నివేదికను చదివి వినిపించారు దింతో కొందరు సర్పంచులు ఒక్కసారికి రైతులుకు అవసరమైన యూరియా, డి ఏ పి లను అధిక ధరలకు అమ్ముతున్నారని వారిపైఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులను మోసం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామమలో ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులు కేవలం సర్వే లకు మాత్రమే పరిమితం చేస్తూ రెండో విడత మాత్రం మంజూరు చేయడం లేదని గృహ నిర్మాణా శాఖ పీడీ



శ్రీనివాస్ పై సర్పంచులు మండిపడ్డారు.దింతో విద్యుత్, అటవీ శాఖ, నీటి పారుదల శాఖ,పంచాయతీ రాజ్,అధికారుల పని తీరుపై ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు కొన్ని రోజుల్లో పని తీరు మార్చుకోలేదంటే పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులతో కలసి ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు,తహసీల్దార్, విద్య శాఖ అంగన్వాడీ శాఖలకు చెందిన అధికారులు తమ తమ నివేదికలను సమావేశంలో చదివివినిపించారు.

**స్పృహ కోల్పోయిన ఐసీఐడీస్ సూపర్వైసర్**

సర్వసభ్య సమావేశం జరుగుతున్నా సమయంలో ఒక్కసారిగా ఐసీఐడీస్ సూపర్వైసర్ అకస్మాత్తుగా స్పృహ తప్పి సర్వసభ్య సమావేశంలోనే కింద పడిపోవడంతో కుర్చీలోనే చలనం లేకుండా పోవడంతో అక్కడి సిబ్బంది వెంటనే అస్పత్రికి తర్లించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంగాచరణ్ చెర్మన్ కళ్యాణ్, వివేకానంద,మండల అధ్యక్షులు ఏశాల దత్తాత్రి,సర్పంచుల సంఘం అధ్యక్షులు మారుతీ తహసీల్దార్ శ్రీదేవి ఎంపీడీఓ శ్రీనివాస్ విద్యాధికారి విజయ్ కుమార్ ఎంపీఓ భీమేష్, ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో అన్నాభావు సాఠే జయంతి



ఆసిఫాబాద్ ఆగష్టు 1 ప్రజా జ్యోతి దళిత సాహిత్య వ్యవస్థాపక పితామహుడు అన్నాభావు సాఠే 106వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు.అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. కమ్యూనిస్టు నాయకుడైన అన్నాభావు సాఠే దేశ పరిస్థితులకు అనుగుణంగా అంబేద్కరిస్టుగా మారి, దేశంలోనే అగ్రగామి సాహిత్యవేత్తగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయన రచించిన అనేక గ్రంథాలు ఇప్పటికీ రష్యా విశ్వవిద్యాలయంలో ఉన్నాయని గుర్తుచేశారు. రష్యాలో విగ్రహం ఏర్పాటు చేయబడిన తొలి భారతీయుడు అన్నాభావు సాఠే అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో వర్షవాస్ కమిటీ అధ్యక్షుడు దుర్గం దొందుజీ శ్యామ్‌రావ్, సీపీఐ రాష్ట్ర నాయకుడు ఒంద్రె గోపీనాథ్, సమాజ్ అధ్యక్షుడు దుర్గం లహూజీ శ్యామ్‌రావ్, బౌద్ధ ఉపాసకులు పొందు జాడే, డోంగ్రె భిక్షపతి, చునార్కర్ నూతన్, ప్రశాంత్ జాడే, దుర్గం పోత తదితరులు పాల్గొన్నారు.

## సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు పట్ల హర్షం

-మండల కన్వీనర్ గాజుల పోతన్న.



సోనాల, ఆగస్టు 01 ( ప్రజాజ్యోతి ): ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదిలాబాద్ జిల్లా సోనాల మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడం పట్ల మండల ప్రజలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజుల పోతున్న, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో సోనాల మండలం ఎంతగానో అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడంతో ఈ ప్రాంతంలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , మాజీ పార్లమెంట్ సభ్యుడు సోయం బాబు రావు, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్, బోత్ నియోజక వర్గం ఇంచార్జ్ ఆడే. గజేందర్, ఇంటలెక్చువల్ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల. అరుణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి భీంరావు పాటిల్, బోథ్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గుడాల అనిష్, సోనాల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చౌహాన్ వినోద్ సింగ్, చింతల్ బోరి సర్పంచ్ గైక్వాడ్ శ్రీరామ్, బోథ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మునేశ్వర్ సోమన్న, జుంగల భోజన్న, వార్డ్ సభ్యులు చెట్లపెల్లి.అశోక్ మాజీ సర్పంచులు సోయం బాపూరావు, రాందాస్, మాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి ,సీనియర్ నాయకులు బాశెట్టి సుదర్శన్, అమృత్ రావ్ పాటిల్, చెట్లపెల్లి సుధీర్, బాలాజీ, హేమన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాలి

### 14 సంఘాల భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం నూతన పట్టణ కమిటీకి ఘన సన్మానం

### కార్మికుల హక్కుల సాధనకు ఐక్యంగా కృషి చేయాలి:బీఎన్ఆర్‌కేఎస్ నాయకులు

మంచిర్యాల, 1, ఆగస్టు (ప్రజాజ్యోతి): భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాలని బీఎన్ఆర్‌కేఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దపల్లి సూరన్న, జిల్లా అధ్యక్షుడు చింతల మల్లేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం పిలుపునిచ్చారు. శనివారం మంచిర్యాలలో బీఎన్ఆర్‌కేఎస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పట్టణ కార్యవర్గ సభ్యులను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నూతన పట్టణ కమిటీలో చిందం శంకర్ అధ్యక్షుడిగా, పోలంపల్లి రాజ్‌కుమార్, మదగని రాములు ఉపాధ్యక్షులుగా, తాళ్లపల్లి జ్ఞానయ్య ప్రధాన కార్యదర్శిగా రేవుల శివ ముఖ్య సలహాదారుగా, సిరిపురం మల్లేష్ గౌరవ అధ్యక్షుడిగా, ఇప్ప సురేష్, కొండు రాజు ప్రచార కార్యదర్శులుగా,



ముంజాంపల్లి సది, టి. వెంకటేష్ సహాయ కార్యదర్శులుగా మామిళ్ల శ్రీనివాస్ కోశాధికారిగా ఎన్నికైన వారిని సన్మానించారు. అదేవిధంగా పడాల శంకర్, సంబోదు మల్లేష్, జంబోజు శ్రీనివాస్, అఖిల్ పాషా, గోవిందుల రాజు, వరద రాజు, కుమార్, రామకృష్ణ, లక్కం రాజు, ఎం.డి. రఫీ తదితర కార్యవర్గ సభ్యులను కూడా అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో బీఎన్ఎస్ అధ్యక్షుడు పడాల రామన్న, టౌన్-2 అధ్యక్షుడు ఎదునూరి రమేష్, రాజేష్తో పాటు పలువురు కార్మిక నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి





భవిష్యత్ అవసరాలకు నీటిని నిల్వ చేయాలి

ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుంది

కడెం ప్రాజెక్టును పరిశీలించిన రాష్ట్ర మంత్రుల బృందం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 1 ,( ప్రజాజ్యోతి ).భవిష్యత్తు తాగునీరు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రాజెక్టుల్లో నీటిని ప్రణాళికాబద్ధంగా నిల్వ చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రాజెక్టుల పరిస్థితిని సమీక్షించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిలతో కూడిన మంత్రుల బృందం శనివారం కడెం ప్రాజెక్టును సందర్శించింది.ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ తెరపై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి స్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), ప్రస్తుత ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో, గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్న నీటి పరిమాణం, ప్రస్తుత పరిస్థితులను మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలపై కూడా సమగ్ర సమాచారం అందించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తు నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి నిర్వహణకు శాస్త్రీయ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల నీటిమట్టాలు, పరిస్థితులను ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కడెం ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, నీటిమట్టం, నీటి నిల్వ సామర్థ్యం, సిల్టేషన్ సమస్యలు, నీటి పారుదల నిర్వహణపై మంత్రులకు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని శాస్త్రీయంగా నిర్వహిస్తూ సాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రాజెక్టులో సిల్టేషన్ ప్రధాన సమస్యగా మారిందని, సుమారు 7.5 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులో దాదాపు 50 శాతం వరకు పూడిక పేరుకుపోయినట్లు వివరించారు. దీనివల్ల నిల్వ సామర్థ్యం తగ్గుతున్న నేపథ్యంలో సమస్య పరిష్కారానికి దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నీటిమట్టం 674--675 మీటర్లకు చేరినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రోజుల్లో నీటి విడుదల చేపట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. పూడిక సమస్యను దశలవారీగా తగ్గించి ప్రాజెక్టు నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కడం స్వర్ణ ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేస్తోంది

## పూడికతీత చేయకుండా రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

### బీఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 1 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా రైతాంగానికి జీవనాడిగా ఉన్న కడం మరియు స్వర్ణ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేస్తోందని,కడం ప్రాజెక్టు సందర్శించి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ మీడియాతో మాట్లాడుతూ దశాబ్దాలుగా ఈ రెండు ప్రాజెక్టుల్లో సమగ్ర పూడికతీత పనులు చేపట్టకపోవడంతో నిల్వ సామర్థ్యం తగ్గుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నా, ప్రభుత్వం మాత్రం నిద్రమత్తులో ఉందని విమర్శించారు.ప్రతి సంవత్సరం వర్షాలు కురిసి ప్రాజెక్టులు నిండగానే మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు హడావుడిగా వచ్చి ఫోటోలు దిగడం, మీడియా ముందు గొప్పలు చెప్పుకోవడం తప్ప రైతులకు ఉపయోగపడే ఒక్క శాశ్వత పని కూడా చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి మా సూటి ప్రశ్నలు కడం,స్వర్ణ ప్రాజెక్టుల్లో ఇప్పటి వరకు సమగ్ర పూడికతీత ఎందుకు చేపట్టలేదు? రైతుల నీటి భద్రత కంటే ప్రచార రాజకీయాలే ప్రభుత్వానికి ముఖ్యమా? ప్రాజెక్టుల నిర్వహణకు కేటాయించిన నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి? ప్రతి ఏడాది వరదలు వచ్చినప్పుడు మాత్రమే హడావుడి చేసి,మిగతా రోజుల్లో ప్రాజెక్టులను ఎందుకు గాలికి వదిలేస్తున్నారు? రైతుల ప్రయోజనాల కంటే ఫోటో సెషన్లకే ఎక్కువ ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నారు? స్వర్ణ ప్రాజెక్టులో గేట్ల నిర్వహణపై కూడా తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గేట్లను తాత్కాలికంగా తాడులతో కట్టే పరిస్థితి ఎందుకు వచ్చింది? నిర్వహణలో జరిగిన వైఫల్యానికి బాధ్యులు ఎవరు? ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. ప్రాజెక్టులు నిండితే ఫోటోలు దిగడం కాదు ప్రాజెక్టులు నిలబడేలా అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత. రైతులు ప్రచారం కోరుకోవడం లేదు పూడికతీత, శాశ్వత నీటి భద్రత కోరుకుంటున్నారని అన్నారు.నీటి పారుదలకుసరైన ఉద్యోగులు కూడా లేరని ఇది నిర్లక్ష్యము కాదా అని ప్రశ్నించారు. కడం,స్వర్ణ ప్రాజెక్టుల్లో వెంటనే సమగ్ర పూడికతీత చేపట్టాలి. రెండు ప్రాజెక్టుల గేట్లు,డ్యామ్ భద్రతపై నిపుణులతో ప్రత్యేక సాంకేతిక తనిఖీలు నిర్వహించాలి. నిర్వహణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. "ఫోటోలు కాదు, పూడికతీత చేయండి!" "ప్రచారం కాదు రైతుల ప్రాణాలను కాపాడండి!" కడం స్వర్ణ ప్రాజెక్టులను కాపాడండి ,రైతాంగాన్ని ఆదుకోండి! అని అడ్వకేట్ జగన్ మోహన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జగన్ మోహన్, ఉపాధ్యక్షులు లక్ష్మీ యాదవ్,నియోజకవర్గం ఇంచార్జ్ జోసెఫ్ గంగారాం,పార్టీ సీనియర్ నాయకులు కోక్కరకారి రాజేష్,ఆర్ల రమేష్ పసుపుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పాటగూడలో బాధితకుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



**ఇంద్రవెల్లి, ఆగస్టు 1,( ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శనివారం ఇంద్రవెల్లి మండలంలోని పాటగూడ గ్రామానికి చెందిన బాధిత పెందుర్ రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. గిరిజన సంప్రదాయాల ప్రకారం మృతి చెందిన వారికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించా రు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పల్లి గంగాధర్ రావు, సీనియర్ నాయకులు దిలీప్ మోరే, పెందుర్ కేశవ్, మాజీ ఎంపీటీసీ రాజేశ్వర్, జివి రమణ చంద్రకాంత్ సదానందం స్వామి, రవీందర్ చారి, అరుణ్ విష్ణు వామన్ పటేల్, దేవరావు సర్పంచ్ తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ కు చేరుకున్న శ్రీ శ్రీ సంత్ రవిదాస్ కలశావం ధన్ యాత్ర



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 1, (ప్రజా జ్యోతి)**శ్రీ శ్రీ సంత్ రవిదాస్ మహా రాజ్ 160వ జయంతి సందర్బంగా కలశావంధన్ అభి యాన్ వారణాసి నుండి ప్రారంభమైన యాత్ర శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ కు చేరుకుంది. ఈ కలశ యాత్ర అదిలాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో పూజ చేసి యాత్రను అదిలాబాద్ పార్ల మెంట్ సభ్యులు గోడం నగేష్ ప్రారంభించారు. ఈ కా ర్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కాంతి కు మార్, ఉత్సవ సమితి క న్వీనర్ మాస శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివాజీ, బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బేరాదేవ్, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు కాంచన, యువ మోర్చా నాయకులు పాయల్ శరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఘటిక క్రాంతి, జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల వెంకటస్వామి,రాకేష్ కుమార్, మోహన్ అగర్వాల్ జిల్లా నాయకులు జీవి రమణ, కనపర్తి చంద్రకాంత్, యు వమోర్చా అధ్యక్షులు కలాలసాయి, ఎస్టి మోర్చా అధ్యక్షులు ఆత్రం సాయి శై లేందర్ వాంగ్మారే, మేకల సూర్య కిరణ్, బోండ్ల నారాయణ, సదానందం,అరుణ్ కుమార్, కేశవ్, రవీంద్ర చారి తోపాటు సంత్ రవిధాస్ శిష్యులు, అభిమానులు బిజెపి నాయ కులు, కార్యకలెక్టర్ ర్తలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# మంత్రులకు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 1 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు సందర్శన కోసం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిల కలెక్టరేట్ హెలిప్యాడ్ వద్ద పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీ సాయి కిరణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్షేపనులు ఉంటే తెలపండి డిప్యూటీ తాసిల్దార్ మంజుల

## మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్

## ఆరో వార్డులో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సమావేశం



**ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి )** జాతీయ ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ప్రత్యేక సర్వే ఎస్ ఐ ఆర్ ఓటర్ జాబితా లో ఎలాంటి ఆక్షేపణలు ఉన్న తెలపాలని ప్రత్యేక అధికారి ఖానాపూర్ మండల డిప్యూటీ తాసిల్దార్ మంజుల మున్సిపల్ వైస్ చైర్మన్ షోహబ్ హుస్సేన్‌లు తెలిపారు ఖానాపూర్ పట్టణంలోని 241,245 భూతులకు సంబంధించిన 6వ వార్డు లో ప్రత్యేక సమావేశం శనివారం ఉర్దూ భవన్లో ప్రత్యేక పరిశీలన నివేదికపై చర్చించారు ఓటర్ల గైర్హాజరు, మారిన, మరణించిన జాబితా అంశాలపై కీలక వార్డు స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో స్థానిక ఎన్నికల పరిపాలనా రికార్డులలో పారదర్శకత, ఖచ్చితత్వం సాధించడంపై దృష్టి పెట్టారు. ఈ సమావేశానికి మున్సిపల్ వైస్-చైర్మన్ షోయబ్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ మంజుల, సూపర్వైజర్ సదాశివ, వార్డు అధికారి రాహుల్ హాజరయ్యారు. బూత్ లెవల్ ఆఫీసర్లు వరలక్ష్మి, అనుపమ, బూత్ లెవల్ ఏజెంట్లు నసీర్ అహ్మద్, జియా, సఫ్దర్ అలీ, ఇమ్రాన్ ఖాన్, వహాబుద్దీన్, మంత్ర రాజం దేవేందర్, జమీర్, ఉమర్, సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మంజుల మాట్లాడుతూ సమిష్టిగా ఆరో వార్డులో మొట్టమొదటిగా సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసి బూతులకు సంబంధించిన ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో సమీక్షించి ఓటర్లకు అవగతం చేసి పాములు నింపి పంపించారని ఇందులో చనిపోయిన అడ్రస్ చేంజ్ అయిన మిస్సిగైన ఓట్ల జాబితాను బూతుల వారీగా వాట్సాప్ లో గ్రూప్ ఏర్పాటు చేసి గడు లోపల పూర్తిస్థాయి జాబితా అందించాలని కోరారు స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు బిఎల్ఓ బి ఎల్ ఏ ఏజెంట్ల సహకారంతోపాటు వార్డు సంబంధించిన పలువురు సహాయ సహకారాలు అందించడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు



బోథ్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)మండలంలోని కుచిర్యాల గ్రామానికి చెందిన కందారే సరిత ఇల్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలిపోయింది. విషయాన్ని గ్రామస్తులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎంపీడీవో ఎల్ రమేష్ ఎంపీ ఓ రాజ్ కుమార్, ఎస్సై పురుషోత్తములతో కలిసి గ్రామాన్ని సందర్శించి సదరు కూలిన ఇంటిని పరిశీలించారు. అనంతరం విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ బాధితులకు ఇందిరమ్మ ఇల్లు ను మంజూరు చేసినట్లుగా ఎంపీడీవో పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాలతో శనివారం గ్రామానికి వెళ్లి ఇంటి నిర్మాణానికి మార్కౌట్ ను ఇచ్చినట్లుగా తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు నివాసం మంజూరు చేసినందుకు నీరాజనాలను అధికారులకు అందించారు.

## ఆపద వస్తే నేనున్నాను అంటు భరోసా ఇచ్చేదే నిజమైన స్నేహం

**కష్టం వస్తే నీకేమి కాదు అని భుజం తట్టేది -ఎవరు లేనప్పుడు అండగా నిలిచేదే స్నేహం**

**నేడే స్నేహితుల దినోత్సవం**

**సంస్కృతి సేవా సమితి అధ్యక్షుడు సేనాపతి ఆచార్య కృష్ణచంద్ర.**






నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగస్టు 1 ,( ప్రజా జ్యోతి ).ఆపద వస్తే నేనున్నాను అంటు భరోసా ఇచ్చేది,కష్టం వస్తే నీకేమి కాదు అని భుజం తట్టేది, ఎవరు లేనప్పుడు అండగా నిలిచేది స్నేహితుడు, అందుకే స్నేహం అంత గొప్పది అని సంస్కృతి సేవా సమితి అధ్యక్షుడు సేనాపతి అచార్య కృష్ణచంద్ర అన్నారు.ఈరోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజాజ్యోతి తో మాట్లాడుతూ జీవితంలో వందలాది పరిచయాలు ఉండటం గొప్ప విషయం కాదని మన ఆనందంలో నవ్వే వారు ఎంతోమంది ఉంటారు, కానీ కష్టకాలంలో మనతో పాటు నిలబడే ఒక్క నిజమైన స్నేహితుడే అమూల్యుడు అని అంటూ అలాంటి విలువైన స్నేహమే జీవితానికి సరైన దారి చూపుతుందని తెలిపారు. మనల్ని మంచి మార్గంలో నడిపించి, ధర్మాన్ని గుర్తుచేసి, అవసరమైన ప్పుడు నిజాన్ని చెప్పగల స్నేహితుడే నిజమైన సంపద అని కృష్ణ చంద్ర సూచించారు.అందుకే శ్రీకృష్ణ పరమాత్మ తన జీవితంతో స్నేహానికి ఆదర్శంగా నిలిచాడని తెలిపారు. సుదామునితో ఆయన స్నేహం మనకు తెలియజేసేది అదేనని నిజమైన స్నేహానికి ధనం, స్థానం, హోదా కాదు; ప్రేమ, విశ్వాసం, ఆప్యాయతలే పునాది అని అన్నారు. ఎక్కువ మంది పరిచయాల కంటే, హృదయపూర్వకంగా తోడుండే ఒక్క నిజమైన స్నేహితుడు ఉంటే చాలు అదే జీవితానికి దారి చూపే దైవానుగ్రహం అని ఆయన వివరించారు.

## ఆదివాసి అన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**కుసుంపూర్ గ్రామస్తులకు ఇన్సూరెన్స్ కార్డ్స్ పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలం కుసుంపూర్ కులం కూడా ఆదివాసి కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని గ్రామపంచాయతీ లోని అన్ని గూడెం లకు రహదారి సౌకర్యంతో పాటు బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేస్తామని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ అన్నారు శనివారం వనమాసంలో భాగంగా మొక్కలు నాటారు గ్రామ ప్రజలకు ఇన్సూరెన్స్ కార్డ్స్ పంపిణీ చేసారు గ్రామ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న స్తానిక సర్పంచ్ అర్జున్ ని ఎమ్మెల్యే అభినందించారు గ్రామస్తులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం అని,ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తించి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు.గ్రామాల్లో ఎలాంటి సమస్యకు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని పరిష్కా రానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మండల సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి రాజు నాయక్ సచిన్ మల్లారెడ్డి బొద్దు గంగన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొనికిని దయానంద్ రాజుర సత్యం తోపాటు నిమ్మల రమేష్ గొర్రె గంగాధర్ మండల పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజిద్ పి ఎ సి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తనపల్లి లో నర్సరీ కేంద్రాన్ని, వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలం సత్తనపల్లి ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నర్సరీని కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు అనంతరం వరం మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చెయ్యాలని,మొక్కలు నాటి ప్రకృతినీ కాపాడాలి అన్నారు.ప్రతి గ్రామంలో వన మహోత్సవాలు ఏర్పాటు చేస్తూ గ్రామాలను పచ్చదనంతో తీర్చిదిద్దాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, శీర్ల విజయ్ ఆనంద్ పి ఎ సి ఎస్ చైర్మన్ అమంద శ్రీనివాస్ ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు జంగిలి శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ద్ కౌన్సిలర్లు రాజుర సత్యం నిమ్మల రమేష్ నాయకులు,గ్రామస్తులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు పాగింగ్



బోథ్, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) మండలం లోని దన్నూరు బి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముందస్తుగా దోమల నివారణ చర్యలలో భాగంగా పాగింగ్ నిర్వహించిన ట్లుగా సర్పంచ్ ఎల్మా రోహిణివినయ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇటీవల భారీగా వర్షాలకు కురవడంతో దోమల బెడద పెరిగే అవ కాశం మెండుగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు రోగాలకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. అంతేకాకుండా గ్రామస్తులు పారిశుద్ధ కార్మికులకు సహకరించాల ని కోరారు. ఇటువంటి వాటిని నిర్మూలించినట్లయితే డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొ న్నారు. అలాగే ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల ని సూచించారు.

## నవోదయ సెలక్షన్ టెస్ట్‌కు దరఖాస్తులు

ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) జవహర్ నవోదయ విద్యాల య ప్రవేశ పరీక్ష 2027 ఆరవ తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7 వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ సం వత్సరం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థుల కొరకు ఆగస్టు 7 లోపు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరారు

## అదిలాబాదులో తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ





ఆదిలాబాద్ టౌన్, ఆగష్టు 1, (ప్రజా జ్యోతి) అదిలాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం తల్లిపాల వారో త్సవాలలో భాగంగా అవగా హన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్ర పంచ తల్లిపాల వారోత్సవాలు ఆగష్టు 1 నుంచి ఆగస్టు 7 వరకు జరుపుకుంటారు. అందులో తల్లిపాల ఆవశ్య కత, ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పిం చడానికి వివిధ కార్యకలా పాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా రిమ్స్ ఆదిలాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా రిమ్స్ కళాశాల నుంచి కలెక్టర్ చౌక్ కూడలి వరకు తల్లిపాల ఆవశ్యకత ను వివరిస్తూ ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలీలో వక్త లు డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే నినాదం తో ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలిలో తల్లిపాల యొక్క అవసరం ను వివరించారు. ఈ కార్యక్రమానికి రిమ్స్ సం చాలకులు డాక్టర్ రాథోడ్ జై సింగ్, పిల్లల వైద్య విభాగం నిపుణు రాలు హేమలత, ని వేదిత రెడ్డి, దివ్య జ్యోతి, పి ల్లల వైద్య నిపుణులు,రిమ్స్ వైద్యులు, వైద్య విద్యార్థులు ఇండియన్ అసోసియే షన్ ఆఫ్ పీడియాట్రిక్, అదిలాబాద్ వైద్య నిపుణులు డాక్టర్ తిరుమల్ రెడ్డి, డాక్టర్ సంజయ్ గుజరాతి పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ 'పొలిటికల్ అఫైర్స్ కమిటీ' (పిఏసి)తొలి సమావేశం

**పార్టీ బలోపేతం, జిల్లా అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘ చర్చ**

**తలమడుగు (కజ్జర్ల)లో 800 ఎకరాల్లో వర్సిటీ ఏర్పాటుకు ప్రతిపాదన**

**'కుప్టి ప్రాజెక్ట్' సామర్థ్యం 6.5 టీఎంసీలకు పెంచాలని సమావేశంలో తీర్మానం**





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని చిలుకూరి లక్ష్మీ గార్డెన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా నియమించబడిన పొలిటికల్ అఫైర్స్ కమిటీ (పిఏసి) మొట్ట మొదటి సమావేశం విజయవంతంగా నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జిలు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతం, నూతన డి సిసి కార్యాలయనిర్మాణం, మండల కమిటీల ఏర్పాటు, జిల్లాలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ జైనథ్–బేలా సంయుక్త మార్కెట్ కమిటీ నుంచి విడదీసి, బేలకు ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలని పిఏసి సమావేశంలో ప్రతి పాదించామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి నిర్మిస్తున్న 'ఇందిరమ్మ ఇండ్ల ను' స్థానిక ఎమ్మెల్యే తానే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని, 'ఇందిరమ్మ' అంటేనే కాంగ్రెస్ పార్టీ అని గుర్తుంచుకోవాలని తెలిపారు. తదనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు ఉన్నత విద్య కోసం హై దరాబాద్ సుదూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల పేద విద్యార్థులకు భారం అవుతోంది. కాబట్టి, తలమడుగు మండలం కజ్జర్ల గ్రామ శివా రులోని 800 ఎకరాల ప్రభుత్వ భూమిలో 'విశ్వవిద్యాల యం' (యూనివర్సిటీ),జె ఎ న్ టి యు కళాశాల ఏర్పాటు చేయాలని పి ఎ సి స మావేశంలో తీర్మానించాం అని తెలిపారు. ఈ విషయా న్ని ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్తాం అని అన్నారు. బోథ్ నియోజకవర్గ వరప్రదాయిని అయిన 'కుప్టి ప్రాజెక్ట్' జీవో నంబర్లు 18, 34లను సవ రించి, నీటి నిల్వ సామర్థ్యా న్ని 6.5 టీఎంసీలకు పెంచిసాగు, తాగునీరు అందించాలని సమావేశంలో తీర్మానించాం అన్నారు. ఈ ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇరిగేషన్ అధి కారులను ఆదేశించారు. ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించా మని, సంక్షే మ పథకాలు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను భాగస్వాములను చేయాలని తీర్మానించా మని తెలిపారు. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్ట్ భూసేకరణ కోసం ప్రజా ప్రభుత్వం 2000 కోట్లు కే టాయించిందని ఆదిలాబాద్– ఆర్మూర్ రైల్వే లైన్ నిర్మాణానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ఈ కార్య క్రమంలో పిఏసి సభ్యులై నసోయం బాపురావు (మాజీ ఎంపీ) కంది శ్రీనివాస రెడ్డి (ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్)ఆడే గజేందర్, (బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్) మల్లెపూల నరసయ్య (జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్) బోరంచు శ్రీకాంత్ రెడ్డి (ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చై ర్మన్)సాజిద్ ఖాన్ (మాజీ డిసిసిఅధ్యక్షులు)అల్లూరి సంజీవరెడ్డి (మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్)దిగంబర్ రావు పాటిల్ (మాజీ మున్సి పల్ చైర్మన్) మల్లెపూల సత్యనారాయణ (బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్), అల్లూరి అశోక్ రెడ్డి (జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్) కొమరం కోటేష్ (ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్), బండారి అనూష సతీష్ (ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్) అడ్డి భోజ రెడ్డి(మాజీ డిసిసిబి చై ర్మన్) ముడుపు దామోదర్ రెడ్డి (మాజీ డిసిసిబి చైర్మన్) గోక గణేష్ రెడ్డి (మాజీ జె డ్పీటీసీ) బాలురి గోవర్ధన్ రెడ్డి(జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి) ఏలేటి అశ్విన్ రెడ్డి, ఖిజార్ పాషా (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు)బెజ్జంకి అనిల్ కుమార్ (మాజీ టిటిడి బోర్డు మెంబర్)గౌలి సంజీవ్ కుమార్, (మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్) అంబకంటి అశోక్, (జిల్లా ఓబిసి చైర్మన్) అన్న పూర్ణ (జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు)సయ్యద్ షాహీద్ అలీ(జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగ చైర్మన్) మంగేష్ కుమార్ (జిల్లా కాం గ్రెస్ లీగల్ సెల్ చైర్మన్) చరణ్ గౌడ్ (జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు)కపిల్ (జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు) మునిగేల నర్సింగ్ (ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు, మోతీరామ్ (సేవాదళ్ జిల్లా అధ్యక్షులు) పార్టీ వివిధ విభాగాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**ఎస్సీ ఎస్టీ సంఘ జిల్లా అధ్యక్షులు బుక్యా రాజేష్ నాయక్**

**ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి )** జిల్లా విద్యాశాఖలో పెండిం గ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ శాఖ అధ్యక్షులు బుక్యా రాజేష్ నాయక్ శనివారంఖానా పూర్ పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయుల సర్దుబాటు వెంటనే చేయాలని అన్నారు జిల్లాలోని ఉపాధ్యాయుల పర్యవేక్షణ కమిటీలు తొమ్మిది నెలలుగా పెండింగ్లో ఉన్నాయని కమిటీల ఏర్పాటు వెంటనే చేయాలని ఈ సందర్భంగా కోరారు అక్రమంగా సెక్రటేరియట్ బదిలీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను తిరిగి వారి సొంత పాఠశాలలకు పంపించాలని పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 నాటికి ఏకరూప దోస్తులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సమావేశంలోజిల్లా కలెక్టర్ ని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మండల అధ్యక్షుడు బేర చిన్న య్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇన్సూరెన్స్ కార్డు లు అందజేసిన సర్పంచ్ కు సన్మానం చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలంలోని ఆదివాసి గ్రామాలైన కొలం గూడా పంచాయతీ గ్రామంతో పాటు కుసంపూర్ గ్రామంలో గల ఆదివాసి గిరిజన ప్రజలకు ప్రమాద బీమా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేసిన పాతెల్లాపూర్ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డిని ఎమ్మెల్యే వేడమ బొజ్జుపటేల్ సన్మానించారు తన సొంత గ్రామపంచాయతీ లోనే కాకుండా గిరిజన ప్రజలకు ఈ కార్డులు అందజేయడం మంచి కార్యక్రమాన్ని కొనియాడారు శనివారం గిరిజన గ్రామాలో పర్యటించిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది ఇందులో ఎంపీడీవో రాథోడ్ రాధ తో పాటు సర్పంచ్ అత్రం అర్జున్ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమ రవాణా రహిత సమాజ-నిర్మాణమే లక్ష్యం

**అక్రమ మానవ అక్రమ రవాణా దినోత్సవ అవగాహన కార్యక్రమం**




**ఖానాపూర్ ఆగస్టు 1( ప్రజా జ్యోతి )** నిర్మల్ నిర్మల్ జిల్లాలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని విజన్ స్వచ్ఛంద సంస్థ, జిల్లా ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణా నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జిల్లా సమన్వయకర్త శరత్ కుమార్ తెలిపారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ దేశవ్యాప్త జాతీయ బాలల అక్రమ రవాణా వ్యతిరేక ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు జిల్లాలోని నిర్మల్ ఖానాపూర్ ముధోల్ నియోజకవర్గం లోని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజా ప్రదేశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి బాలల అక్రమ రవాణాపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన, ప్రమాదంలో ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసి పిల్లలు విద్యను కొనసాగించేలా చర్యలు చేపడతామని చెప్పారు. బాలల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, లైంగిక దోపిడీ వంటి నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు అనుమానాస్పద మైన ఘటనలు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు రక్షించబడిన పిల్లలకు చట్టపరమైన సహాయం, పునరావాసం అందించడంతో పాటు అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ స్వచ్ఛంద సంస్థ కమ్యూనిటీ వర్కర్లు హారిక, రజిత, జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయం





**ఆరోగ్య పాఠశాల లక్ష్యాలను పక్కాగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 1, (ప్రజా జ్యోతి)** పాఠశాలల్లో విద్యార్థుల ఉ జ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. శనివారం స్థానికకే ఆర్కే కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్య పాఠశాల, సిసి టివిల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు కలి సికట్టుగా కృషి చేసి ఆరోగ్య పాఠశాల లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యాసంవ త్సరంలో ఉండే 220 పనిది నాలలో ప్రతి విద్యార్థి కనీసం 200 రోజులు ఖచ్చితంగా పాఠశాలకు హాజరు కా వాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. పండుగులు, శుభ కార్యాలకు కేటాయించిన సమయం మినహా, మిగతా రోజుల్లో క్రమం తప్ప కుండా బడికి వస్తేనే ఎఫ్ ఎల్ ఎన్ మెరుగ వడంతో పాటు పదో తరగతి ఫలి తాలు, గురుకుల సీట్లు సా ధించవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచ గలిగితే జిల్లాలో ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ ప్రత్యేక సర్దుబాటు ద్వారా వంద శాతం మరొక అదనపు టీచర్ ను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం అంశాల్లో ప్రాథమిక సామ ర్థ్యాలు పెంచేందుకు మధ్యాహ్నం వేళల్లో ప్రత్యేక తరగ తులు నిర్వహించాలని, ఈ విద్యాసంవత్సరంలో పాఠశాలను 'ఎఫ్.ఎల్.ఎన్ కాంపిటెంట్ పాఠశాల'గా తీర్చి దిద్దాలని ఆదేశించారు. వీటి తో పాటు ప్రతిరోజూ నిర్వ హించే 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమాలను పక్కాగా అమలు చేస్తూ విద్యార్థుల కు వ్యక్తిగత పరిశుభ్రత అలవర్చాలన్నారు. విద్యార్థుల పోషకాహారం కోసం త్వర లోనే మధ్యాహ్న భోజనంతో పాటు హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉదయం మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థు లు గుట్కా, గంజాయి, మ ద్యం వంటి చెడు అలవాట్ల కు దూరంగా ఉండాలని, వ్యసనాలకు బానిసలైన వారిని గుర్తించి రిమ్స్‌లోని 'డి- అడిక్షన్ సెంటర్' ద్వారా ఉ చిత చికిత్స అందించాలని కోరారు. ప్రభుత్వం అందిం చే బ్లూ యూని ఫామ్‌లు పి ల్లలకు సరిగ్గా కుదిరేలా ఎస్. హెచ్.జి టైలర్ల ద్వారా ఆల్ట రేషన్ చేయించాలని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పాఠశాలలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, అధికారులు ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలోని అంశాలపై పాటలు, ప్రసంగం, నాటికల రూపంలో అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భాగంగా పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను కలెక్టర్ శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం పాఠశాలలోని త రగతి గదులను పరిశీలించి, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సీసీ కెమెరాలు విరాళంగా ఇచ్చిన దాతలు మౌనీష్, శ్రీకాంత్ సేవలను, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న హె చ్ ఎం నవీన్, ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, కౌన్సిలర్లు రజిత, మాన్సర్ నాక్సేన్, ఆ రోగ్య పాఠశాల పర్యవేక్షకులు అజయ్, కాంప్లెక్స్ హెచ్ ఎం సాధన, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు నవీన్ యాదవ్, ఏఏపిసి చైర్మన్ రజియా సుల్తానా, దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీ వాసులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

# ముగ్గురు రాష్ట్ర మంత్రులతో ఆదివాసి పోరు బిడ్డ

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు మాట మంతి

## గిరిజన నియోజకవర్గాన్ని ఆదుకోవాలని వినతి



**ఖానాపూర్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి )** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరదలకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లోని కడం ప్రాజెక్టును సదర్శించడానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర దిగ్గజ మంత్రులు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ లు తొలిసారిగా ఖానాపూర్ ఎమ్మెల్యేగా గెలిచి జిల్లా పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆదివాసి పోరు బిడ్డ వెడమ బొజ్జు పటేల్ను కడంలో కలిశారు ఈ సందర్భంగా చిరు దరహాసంతో మాటామంతి లో బొజ్జు పటేల్ గిరిజన నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి ఆదుకోవాలన్నారు నియోజకవర్గంలో ఏకైక అత్యంత పురాతనమైన కడెం ప్రాజెక్టుకు నీటిపారుదల శాఖ మంత్రిగా పెద్దలు ఉత్తంకుమార్ రెడ్డి పూర్తిస్థాయిలో నిధులు ఇచ్చి శాశ్వత అభివృద్ధి చేయాలన్నారు వెనుకబడిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు గిరిజన ఖానాపూర్ నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు ఇచ్చి ఈ ప్రాంతంలో ఐటి పారిశ్రామిక అభివృద్ధికి సంబంధిత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కోరారు అలాగేకార్మిక సంక్షేమ శాఖ సంబంధించిన మంత్రి వివేక్ ఈ ప్రాంత కార్మికులకు ఉపాధి కలిగే విధంగా ఆ శాఖ తరపున చర్యలు తీసుకోవాలన్నారు శాశ్వత ప్రతిపాదికన పనులు చేసి తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రతిభ చాటేందుకు ముగ్గురు మంత్రులు చలవచూపి తన నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు సహాయ సహకారాలు అందిస్తే రుణపడి ఉంటామని ఈ గిరిజన నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వినయ పూర్వకంగా శాసనసభ్యులు ఆదివాసి బిడ్డ బొజ్జు పటేల్ మంత్రులను కోరినట్లు "ప్రజా జ్యోతితో" అన్నారు

## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముందస్తు అనుమతులు లే కుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు,సభలు, ర్యాలీలు నిషేధం**

**ఆగస్టు నెల 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 1 (ప్రజా జ్యోతి)** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణంకు భంగం కల గకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఆగస్టు ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యా ప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమ లులో ఉంటుందని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలిపారు. ఈ మేరకు శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ – 1861 అమల్లో ఉన్నందున జిల్లాలోడి ఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా స మావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వ హించరాదని, సన్నాహాలు కూడా చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరా లను ఉసి గొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరా దని తెలిపారు. ప్రజా జీవ నానికి ఇబ్బందికి దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించ బడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వా టికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డా యని సూ చించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశా లను ఎవరైనా ఉల్లం ఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష కు అర్హుల వుతారని సూచిం చారు. నిషేధంలో ఉన్న ని బంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్ర మాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చే సుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు.

## బాధితురాలిని పరామర్శించిన సామాజిక సేవకుడు



**సిరికొండ, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన మోరె సదాశివ్ భార్య మోరె కొండాబాయి ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధ పడుతూ చికిత్స పొందుతోంది. ఆమెను శనివారంరాం పూర్ గ్రామానికి చెందిన సా మాజిక సేవకుడు బోయేర్ తుకారాం ఆ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆ దేవుడి ని కోరుకుంటూ, అధైర్య పడవద్దని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అగష్టు 1 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గత 80 వారాలుగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. ప్రతి శనివారం బాగులవాడ కాలనీ తో పాటు ఇతర కాలనీలకు చెందిన భక్తులు కూడా ఈ హనుమాన్ చాలీసా పారాయణం లో పాల్గొనటం విశేషం. బాగులవాడాలో గల స్త్రీలు , పురుషులు , పిల్లలు పెద్దలు అందరూ కలిసి ఈ హనుమాన్ చాలీసా పారాయణం అలాగే భజన గీతాలు ఆలపించడం వల్ల దేవాలయ ప్రాంగణం అత్యంత ఆధ్యాత్మిక వాతావరణం అలరారుతుండడంతో కాలనీవాసులు ఆనందాన్ని వెలిబుచ్చుతున్నారు. పారాయణం అనంతరం పాల్గొన్న భక్తులకు అల్పాహారాన్ని కూడా అందిస్తూ ఉన్నారు. ఈ పారాయణానికి వచ్చే భక్తులకు ఆలయ కమిటీ అలాగే శ్రీ ఆంజనేయ యువజన సంఘం వారు చక్కటి సౌకర్యాన్ని కల్పిస్తున్నారు ప్రతి వారం ఈ పారాయణాన్ని ఇలాగే జరుపుతూ సనాతన ధర్మాన్ని అందరికీ పంచుతూ హైందవ శక్తిని పెంపొందించడమే ప్రధాన ఉద్దేశం అని కాలనీవాసులు పేర్కొన్నారు దీనితో ఐకమత్యం ఆధ్యాత్మిక చింతన పెరగడమే కాకుండా చక్కటి ఆరోగ్య వృద్ధి మానసిక ప్రశాంతత కూడా పెరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఘనంగా అన్నా భౌసాటే జయంతి వేడుకలు

**బోస్రా సర్పంచ్ జి.సుభాష్**



**బజార్హత్నూర్ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండల కేంద్రంలోని శనివారం మహనీయుడు అన్నా భౌసాటే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుభాష్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మహనీయుడు అన్నా భౌసాటే సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజాకవి, రచయిత, సామాజిక సంస్కర్త అని కొనియాడారు. ఆయన రచనలు సమానత్వం, సామాజిక న్యాయం, మానవ విలువలను ప్రతిబింబిస్తాయని తెలిపారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని, విద్య, ఐక్యత, సేవా భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతులను జీవిత సందేశాలను గుర్తు చేసుకుని ఆచరణలో పెట్టేందుకు ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు, వెనుకబడిన మాంగ్ సమాజ్ అభివృద్ధికై ప్రత్యేక మాంగ్ సమాజ్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని, పిల్లలు చదువుకోవడానికి గురుకులాల్లో ప్రత్యేక సీట్లు కేటాయించాలి, ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యతనివ్వాలి, రిజర్వేషన్లో న్యాయం చేయాలి, మాంగ్ సమాజ్ మహనీయులను తగిన విధంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి. పరశురామ్ (మంగ్ సమాజ్ జిల్లా అధ్యక్షులు), ఉప సర్పంచ్ ప్రసాద్, వార్డ్ సభ్యులు దత్తరి, గ్రామ పెద్ద, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో మహిళా గ్రామసభ, బాలల గ్రామసభ నిర్వహణ



**సారంగాపూర్, ఆగస్టు 01,ప్రజా జ్యోతి** సారంగాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ కూనేరు భూమన్న అధ్యక్షతన మహిళా గ్రామసభతో పాటు బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళల సంక్షేమం, గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, బాలల విద్య, ఆరోగ్యం, పోషకాహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాభివృద్ధికి మహిళల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ కూనేరు భూమన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి చైతన్య, వార్డు సభ్యులు దేవి సుధాకర్,మల్లేష్ యాదవ్,ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించి పలు సూచనలు, సమస్యలను సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

## హైదరాబాదులో ట్యాంక్ బం డ్ పై అన్న బాహుసాటే విగ్ర హాన్ని ప్రతిష్టించడమే వారికి ఘనమైన నివాళి

**ఆరెల్లి మల్లేష్ మాదిగ దండోరా నాయకులు**

**ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)**హైదరాబాద్ ట్యాంక్బండ్ పై అన్నా బాహుసాటె విగ్రహాన్ని ప్రతిష్టించడమే ఆయనకు ఘనమైన నివాళి అర్పించి నట్లు అని మాదిగ దండోరా నాయ కులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. శనివారం అ న్నాబాహుసాటె 106 జ యంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించ ారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆమహనీ యుడి చరిత్రను ఈ తెలుగు నేలకు మొట్టమొదటిసారి పరిచయం చేసింది, ఎమ్మా ర్పీఎస్ వ్యవస్థాపకులు ప ద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాత్రమే అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్న బహు సాటే అనేకమైన రచనలతో, సాహిత్యం ద్వారా సమాజాన్నిచైతన్యం చేశారని అలాంటి మహనీ యునీ విగ్రహాన్ని రాష్ట్ర ప్ర భుత్వం వెంటనే స్పందించి హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యాంశాల్లో ఆయన రచన లను, సాహిత్యాన్ని పొందు పరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేశారు. ఈ మహనీయుల అడుగుజాడల్లో న డుస్తూ సమాజంలో వివక్ష, అస మానతలు లేని సాంఘి క సమానత్వం,సమ సమా జనిర్మాణం కై దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలు మేలు కోవాలని, ఆయ న మార్గం వైపు నడుస్తూ రాబోవు రోజుల్లో రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ నా యకులు, గైక్వాడ్ సూర్య కాంత్ మాదిగ, డి కె మధు కర్, గవలే రవి, వాగ్మారే సూర్యకాంత్, కాంబ్లీ శంకర్, గవాలే సూర్యకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జున్నిలో గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వే




**ఇచ్చోడ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేంద్రంలో పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ యం. మధురమ్మ ఆదేశాల మేరకు శనివారం జున్ని గ్రామంలో రాపిడ్ ఫీవర్ సర్వేలో భాగంగా మెడికల్ అండ్ హెల్త్ క్యాంపును నిర్వహించారు. మంద ఈ క్యాంపులో 28 మంది వ్యాధి గ్రామస్తులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. సందర్భంగా రాథోడ్ సుభాష్ మాట్లాడుతూ వర్షాకాల నేపథ్యంలో సీజన్ వ్యాధుల పట్ల అప్రవత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి మలేరియా డెంగ్యూ దోమల వ్యాధుల గ్రామస్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సీజన్ వ్యాధుల పట్ల మన ఇంటి పరిసరాలు పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ సుభాష్, కైలాష్, రాజ్ కిరణ్, ఏఎన్ఎం కరుణ, ఆశ వర్కర్ సుశీల, తదితరులు ఉన్నారు.

## హాజరు పట్టిక అనుగుణంగా విద్యార్థుల సంఖ్య ఉండాలి

**తేడా వస్తే కఠిన చర్యలు**

**జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి**





**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** పాఠశాలల్లో చదివే విద్యార్థు ల సంఖ్య హాజరు పట్టిక లో ఉన్న సంఖ్యకు అను గుణం గానే విద్యార్థులు ఉండాలని, తేడా వస్తే కఠిన చర్యలుతీ సుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి హె చ్చరించారు. శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని ప్రైవేటు యజమాన్యాల పాఠశాలలకు చెందిన ప్రధా నోపాధ్యాయులు, కరస్పాం డెంట్లకు ఒకరోజు రివ్యూ స మావేశం, యుడిఐఎస్ఈం వర్క్ షాపు నిర్వహించారు ఎన్రోల్మెంట్, డ్రాప్ బాక్స్, ఆధార్ ,అపార్ జనరేషన్, క్యా స్ట్ పెండింగ్ వర్క్‌తో పాటు అనేక అంశాలపై జిల్లా విద్యాశాఖ అధికారి డి. మా ధవి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశా ఖ అధికారి మాట్లాడుతూ డ్రాప్ బాక్స్ రెండు రోజుల్లో పూర్తి చేయాలని, పాఠశాల లోని అందరు విద్యార్థులకు ఎంబీప పెండెన్సీ పూర్తి చే యాలని, 100% అపార్ జ నరేషన్ పూర్తి చేయాలని ఈ ఆదేశాలన్నీ కూడా ఆగస్టు 10వ తారీఖు లోపల పూర్తి చేయాలని అన్నారు. ఫిజికల్ అటెండెన్స్, యు డి ఐ ఎస్ ఈ విద్యార్థుల సంఖ్య ఒకే రకంగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటా మని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రఘు రమణ, జిల్లా సైన్స్ అధికారి ఆరే భాస్కర్, మండల విద్యాధికా రులు సోమయ్య, రమేష్ రెడ్డి, అసిస్టెంట్ స్టాటికల్ కో ఆర్డినేటర్ ఉస్మానుద్దీన్, టె క్నికల్ పర్సన్, సలీం ఖాన్, జిల్లాలోని అన్ని ప్రైవేటు పా ఠశాలల ప్రిన్సిపాల్లు, కర స్పాండెంట్స్, ప్రధానోపాధ్యా యులు పాల్గొన్నారు.

# వివేకానంద ప్రాథమిక పాఠశాలలో బోనాల సంబరాలు






శివ సత్తులు, పోతురాజు వేషధారణలో విద్యార్థుల ఆకట్టుకునే ప్రదర్శనలు

**సారంగాపూర్, ఆగస్టు 01:ప్రజా జ్యోతి**సారంగాపూర్ మండల కేంద్రంలోని వివేకానంద ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శివసత్తులు, పోతురాజు వేషధారణలో సందడి చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అలాగే విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ నేరెళ్ల ఉషారాణి విద్యార్థులకు బోనాల పండుగ ప్రాముఖ్యత, తెలంగాణ సంస్కృతిలో దాని విశిష్ట స్థానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత, ప్రిన్సిపాల్ నేరెళ్ల ఉషారాణి, వైస్ ప్రిన్సిపాల్ మర్రి కళ్యాణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



# జలపాతాల వద్దకు ఎవరూ వెళ్ళ కూడదు

**నిర్మల్ జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖ్దేవ్ బోబడే**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరద నీరు జల పా తాలకు చేరుతూ ఉప్పొంగి ప్రవహిస్తున్న దృష్ట్యా పర్యాట కులు ఎవరు కూడా జల పా తాల వద్దకు వెళ్లకూడదని నిర్మల్ జిల్లా అటవీశాఖ అధికారి సుశాంత్ సుఖ్దేవ్ భోబడే అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మ ల్ పట్టణానికి సమీపంలోని మహబూబ్ ఘాట్ అడవు ల్లో సహ్యాద్రి పర్వత శ్రేణుల్లో రానాపూర్ బీట్ పరిధిలో ఉ న్న జలపాతాన్ని జిల్లా అట వీ అధికారి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి మాట్లాడుతూ, ప్ర స్తుతం కురుస్తున్న భారీ వ ర్షాల కారణంగా ఎగువ ప్రాం తాల నుంచి అధిక మొత్తం లో వరద నీరు జలపాతం లోకి చేరుతుండటంతో అ క్కడ పరిస్థితులు అత్యంత ప్రమాదకరంగా మారాయని తెలిపారు. అందువల్ల ప్రజ లు, పర్యాటకులు జలపా తం వద్దకు వెళ్లరాదని హె చ్చరించారు. జలపాతం వద్ద గుమిగూడడం, స్నానాలు చేయడం, సెల్ఫీలు దిగడం వంటి చర్యలు ప్రాణాపా యానికి దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షా కాలంలో నీటి ప్రవాహం ఆక స్మికంగా పెరిగే అవకాశం ఉ న్నందున ఎలాంటి సాహసో పేత చర్యలకు పాల్పడవద్ద ని సూచించారు. అలాగే, ఈ జలపాతం అటవీ ప్రాంతం లో ఉన్నందున అనుమతి లేకుండా ప్రవేశించడం, అట వీ నిబంధనలను ఉల్లంఘిం చడం వంటి చర్యలపై భార త అటవీ చట్టం అమలులో ఉన్న అటవీ నిబంధనల ప్ర కారం కఠిన చర్యలు తీసుకో బడతాయని జిల్లా అటవీ అధికారి స్పష్టం చేశారు. ప్ర జలు తమ భద్రతను దృష్టి లో ఉంచుకుని వర్షాకాలం లో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, అటవీ శాఖ అ ధికారులకు సహకరించా లని జిల్లా అటవీ అధికారి విజ్ఞప్తి చేశారు.

## స్వర్ణ ప్రాజెక్ట్ నీటి నిల్వ వివరాలు

### సమయం: రాత్రి 09:00 గంటలకు

**సారంగాపూర్, ఆగస్టు 01,**ప్రజా జ్యోతి నీటి మట్టం: 1180.8 అడుగులు (పూర్తి స్థాయి: 1183 అడుగులు)నీటి నిల్వ: 0.815 టీఎంసీలు / మొత్తం సామర్థ్యం 1.037 టీఎంసీలు

ఇన్‌ఫ్లో: 343 క్యూసెక్కులు

అవుట్‌ఫ్లో: 0 క్యూసెక్కులు

ఎల్ఎఫ్ కాలువ: 0 క్యూసెక్కులు

ఆర్ఎఫ్ కాలువ: 0 క్యూసెక్కులు

జౌలినాలా: 0 క్యూసెక్కులు

సర్ప్లస్ డిశ్చార్జ్: 0 క్యూసెక్కులు

తెరిచి ఉన్న గేట్లు: 0 / 6

గరిష్ఠ వరద ప్రవాహ సామర్థ్యం (వీఖీణ): 80,000 క్యూసెక్కులు

**ఆయకట్టు: 8,945 ఎకరాలు**

స్వర్ణ ప్రాజెక్టులో ప్రస్తుతం 0.815 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి 343 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా, నీటి విడుదల లేదు. గేట్లు మూసి ఉండటంతో నీటి నిల్వ స్థిరంగా కొనసాగుతోంది. రైతులకు అవసరమైన సమయంలో నీటి వినియోగానికి అనుకూల పరిస్థితులు కొనసాగుతున్నాయి. సంబంధిత ప్రాజెక్టు అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు.

## మావల మండల సర్వసభ్య సమావేశం

**పాల్గొన్న ఏ ఎంసి చైర్మన్ బో రంచు శ్రీక్ రెడ్డి**

మావల, ఆగస్టు 1 (ప్రజా జ్యోతి) **మావల మండల పరిషత్** కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశా నికి స్పెషల్ ఆఫీసర్ మి ల్కా, జిల్లా గ్రంథాలయ చై ర్మన్ మల్లెపూల సత్యనారా యణ తో కలిసి ఆదిలాబా ద్ వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ బోరంచు శ్రీకాం త్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల అ భివృద్ధికి సంబంధించిన ప లు కీలక అంశాలపై చర్చిం చారు. తాగునీరు, పారిశు ద్ధ్యం, వ్యవసాయ, వైద్యం, ప్రాథమిక విద్య, వివిధ సం క్షేమ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అ భివృద్ధి పనుల ప్రగతిని స మీక్షించి, అధికారులకు త గు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి , మావల ప్రిన్సిపా ల్ సరోజ, మావల విద్యుత్ ఏఈఓ జనార్దన్ రెడ్డి, మా వల సర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖర్, బట్టిసవర్గాన్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వాఘాపూర్ సర్పంచ్ దినేష్, వెటర్నరీ డా క్టర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మావల మండల సర్వసభ్య సమావేశం

**పాల్గొన్న ఏ ఎంసి చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి**



**మావల, ఆగష్టు 1 (ప్రజా జ్యోతి)**మావల మండల పరిషత్ కార్యాలయంలో శనివా రం సర్వసభ్య సమావేశం నిర్వ హించా రు. ఈ సమావేశా నికి స్పెషల్ ఆఫీసర్ మి ్కా, జిల్లా గ్రంథాలయ చై ర్మన్ మల్లె పూల సత్యనారా యణతో కలిసి ఆదిలాబా ద్ వ్యవసాయ మార్కెట్ క మిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధికి సంబంధించిన ప లు కీలక అంశాలపై చర్చిం చారు. తాగునీరు, పారిశు ద్ధ్యం, వ్యవసాయ, వైద్యం, ప్రాథమిక విద్య, వివిధ సం క్షేమ శాఖల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అ భివృద్ధి పనుల ప్రగతిని స మీక్షించి, అధికారులకు త గు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణవేణి , మావల ప్రిన్సిపా ల్ సరోజ, మావల విద్యుత్ ఏఈఓ జనార్దన్ రెడ్డి, మా వల సర్పంచ్ ధర్మపురి చంద్ర శేఖర్, బట్టిసవర్గాన్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వాఘాపూర్ సర్పంచ్ దినేష్, వెటర్నరీ డా క్టర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు... శిశువుకు సంపూర్ణ రక్షణ

### అంకుషాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా వారోత్సవాలు

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ టేకం గంగారం

**ఆసిఫాబాద్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి** పుట్టిన గంటలోనే శిశువుకు తల్లిపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంకుషాపూర్ గ్రామ సర్పంచ్ టేకం గంగారం పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం మండలంలోని అంకుషాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... తల్లిపాలు శిశువుకు సహజమైన, సురక్షితమైన మరియు సంపూర్ణమైన పోషకాహారమని తెలిపారు. బిడ్డ ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని, ప్రతి తల్లీ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారుల ఎత్తు, బరువు కొలతలను తీసి వారి ఆరోగ్య స్థితిని పరిశీలించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు




తల్లిపాల ప్రయోజనాలు, శిశు సంరక్షణ పద్ధతులు మరియు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, గ్రామ మహిళలు, గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ అడ్మిషన్లకు ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు ఆగస్టు 4 వరకు పొడిగింపు

### అర్హులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జన్నారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్,

### మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు

**మంచిర్యాల, 1,ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ శిక్షణ కేంద్రాలు, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో 2026 ఆగస్టు సెషన్‌కు మొదటి విడత ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఆగస్టు 4, 2026 వరకు పొడిగించినట్లు జన్నారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్, మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు సంయుక్తంగా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ వృత్తి శిక్షణ మండలి విధానంలో నిర్వహించే వివిధ ఇంజినీరింగ్, ఇంజినీరింగ్?తర ట్రేడ్లలో ప్రవేశాల కోసం అభ్యర్థులు ఐటీఐ తెలంగాణ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. పదో తరగతి మార్కులు, రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ప్రవేశాలు కల్పించబడతాయని తెలిపారు. పదో తరగతి లేదా ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటీఐలో చేరే నాటికి కనీసం 14 సంవత్సరాలు పూర్తి చేసి ఉండాలని, ఆ తర్వాత గరిష్ఠ వయోపరిమితి లేదని పేర్కొన్నారు. దరఖాస్తు సమయంలో అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయడంతో పాటు రూ.100 ధ్రువీకరణ రుసుమును ఆన్‌లైన్‌లో చెల్లించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలు, ట్రేడ్లకు ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు నమోదు చేసి దరఖాస్తును సమర్పించాలని వివరించారు. అభ్యర్థుల ప్రతిభ, రిజర్వేషన్ నిబంధనలు, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి నమోదు చేసిన మొబైల్ నంబర్‌కు సంక్షిప్త సందేశం ద్వారా సమాచారం అందుతుందని, నిర్ణీత గడువులో సంబంధిత పారిశ్రామిక శిక్షణా సంస్థ లేదా శిక్షణ కేంద్రంలో ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరై




ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో 588, ప్రభుత్వ అనుబంధ శిక్షణ కేంద్రాల్లో 688, ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థల్లో 864 సీట్లు ఉండగా, మొత్తం 2,140 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ లేదా ప్రైవేట్ పారిశ్రామిక శిక్షణా సంస్థలో ప్రవేశానికి ఒకే ఆన్‌లైన్ దరఖాస్తు సరిపోతుందని వెల్లడించారు. దరఖాస్తు సమయంలో అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు, తల్లి పేరు, పుట్టిన తేదీని పదో తరగతి మెమోలో ఉన్నట్లుగానే నమోదు చేయాలని, ఒకసారి సీటు కేటాయింపైన తర్వాత ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని ప్రిన్సిపాళ్లు స్పష్టం చేశారు. శాశ్వత మొబైల్ నంబర్, ఈ-మెయిల్ చిరునామాను జాగ్రత్తగా నమోదు చేయాలని, అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ వై. రమేష్, మంచిర్యాల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వరరావు కోరారు.

## సొంత ఖర్చులతో రహదారి మరమ్మతులు చేపట్టిన బీజేపీ నాయకుడు



**సారంగాపూర్, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి):**సారంగాపూర్ మండలంలోని వైకుంఠపుర్ గ్రామనికి చెందిన దెబ్బతిన్న రహదారిపై ఏర్పడిన గుంతలను సొంత ఖర్చులతో మొరం పోసి మరమ్మతులు చేపట్టారు బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సుంకర్ చందు. వర్షాల కారణంగా రహదారిపై పెద్దఎత్తున గుంతలు ఏర్పడి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఆయన స్వచ్ఛందంగా ట్రాక్టర్ ద్వారా మొరం తెప్పించి గుంతలను పూడ్చించారు. ఈ సందర్భంగా స్థానికులు సుంకరి చందు ప్రజాసేవా దృక్పథాన్ని అభినందిస్తూ, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను కోరారు.

## ఆగ్రహించిన పోడు రైతు

**అటవీ శాఖ సిబ్బందిని ఎదురించి**

**రోడ్డెక్కి ఆందోళన...**

**అటవీ శాఖ అధికారి, సిబ్బంది నిర్బంధం**

**మా భూములు మేమే దు న్నుకుంటాం**



**కడెం, ఆగస్టు 1(ప్రజా జ్యోతి ):** కోడూరు రైతు ఒక్కసారిగా ఆగ్రహించాడు అటవీ సి బ్బందిని,అటవీశాఖాధికారిడి ఓ గదిలో నిర్బంధించా రు. అంతేకాదు రోడ్డెక్కి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగా రు. నిర్మల్ జిల్లా కడెం మం డలంలోనీ ఉడుంపూర్ అట వీ రేంజ్ కార్యాలయంలో ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అటవీ సిబ్బంది ని కార్యాల యంలో నిర్బంధించి తాళం వేసి పోడు రైతులు ఆందోళ న వ్యక్తం చేశారు. నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుం పూర్ పంచాయతీ పరిధి లోని పోడు పట్టాలు ఉన్న పోడు రైతులు సాగు చేసు కుంటున్న భూములలో అట వీ అధికారులు దున్ననివ్వ డం లేదని ట్రాక్టర్లను అడ్డు కుంటున్నారని రైతులు ఆగ్ర హం వ్యక్తం చేస్తూ ఉడుం పూర్ కార్యాలయం ముందు ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. అనంతరం కార్యాలయంలో ఎఫ్ ఆర్ ఓ శ్రీనివాస్ రెడ్డి, అటవీ అధికారులను నిర్బం ధించి కార్యాలయానికి తా ళం వేసి పోడు రైతులు ఆం దోళన వ్యక్తం చేశారు. వెంట నే పోడు రైతులపై అటవీ అ ధికారుల వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అయితే ఈ ఘటనపై నిర్బంధంలో ఉన్న ఉడుంపూర్ ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డికి ఫోన్ చేసి వి వరాలు అడగగా పోడు ప ట్టాలున్న భూములలో సైతం ట్రాక్టర్లు పెట్టి దున్నరాదని, దానికి అనుమతులు ఇవ్వడం తన పరిధిలో లేవని రై తులకు నోటీసులు ఇచ్చిన స్పందించడం లేదని ట్రాక్టర్ వాళ్లను అడ్డుకునే ప్రయ త్నం చేస్తే ఇలా ధర్నాలు చేస్తూ అధికారులను నిర్బం ధించడం బాధాకరమన్నా రు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యే లక్ష్యం

## ప్యానెల్ తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ ఆదేశం

**ఆసిఫాబాద్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచి, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ స్పష్టం చేశారు. శనివారం జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సబ్జెక్టు ఉపాధ్యాయుల ప్యానెల్ టీం సభ్యులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్యానెల్ ఇన్స్పెక్షన్లు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా, పాఠశాలల్లో విద్యా నాణ్యతను మెరుగుపరిచేందుకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన స్థాయిలు, బోధనా విధానం, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, నోట్‌బుక్స్, మూల్యాంకనం, హాజరు, పరిశుభ్రత, గ్రంథాలయం, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లు, ప్రయోగశాలల వినియోగం, క్రీడలు, మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు.

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి**

చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారి కోసం ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని హెచ్‌ఎంలను ఆదేశించారు. సబ్జెక్టు



ఉపాధ్యాయులు సృజనాత్మక బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం సులభంగా అర్థమయ్యేలా చూడాలన్నారు. తనిఖీల్లో గుర్తించిన లోపాలను తక్షణమే సరిదిద్దుకుంటూ నిరంతర పర్యవేక్షణ ఉండాలని పేర్కొన్నారు. విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసి కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల విశ్వాసాన్ని మరింత పెంచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్యానెల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావు వర్షాలపైనా రాజకీయాలు చేస్తున్నారు

**గోదావరి జలాల సద్వినియోగమే లక్ష్యం.. ప్రాజెక్టుల భద్రతకు ప్రాధాన్యం**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వరద పరిస్థితుల సమీక్ష.....**

**మంచిర్యాల, 1,ఆగస్టు (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావు వర్షాలపైనా రాజకీయాలు చేశారని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు భారీ వర్షాల నేపథ్యంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ--పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తదితరులు శనివారం సందర్శించారు. ప్రాజెక్టు వద్దకు చేరుకున్న మంత్రులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించి గోదావరి నదికి వాయనం సమర్పించారు. ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వలు, వరద నీటి ఇన్‌ఫ్లో--అవుట్‌ఫ్లో పరిస్థితులు, గేట్ల నిర్వహణ తదితర అంశాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రులకు వివరించారు. అనంతరం ప్రాజెక్టు నిర్వహణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వరదల దృష్ట్యా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దిగువ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైతే హెచ్చరికలు జారీ చేసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గోదావరి నదిపై వస్తున్న వరద జలాలను ఉత్తర తెలంగాణ ప్రజలకు గరిష్టంగా ఉపయోగపడేలా ప్రణాళికలు రూపొందించేందుకు ప్రాజెక్టులను సందర్శిస్తున్నామని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు నిండు కుండలా మారాయని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నీటి నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై స్పందిస్తూ, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల్లో లోపాలు వెలుగుచూశాయని అన్నారు. నిపుణుల కమిటీ నివేదికల మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ప్రకారమే ప్రస్తుతం



నీటి నిల్వలు చేపట్టలేదని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికి ముందే బ్యారేజీల్లోని లోపాలను పూర్తిగా సరిచేసి, పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పుబట్టేలా బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టులో భాగమని పేర్కొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులు పటిష్టంగా ఉన్నాయని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్ మానేరు వరకు నీటిని తరలిస్తూ అధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్లంపల్లి నుంచి నీటిని ఎత్తిపోస్తే దానిని కాళేశ్వరం ద్వారా తరలిస్తున్నట్లు కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం లేకుండానే రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటలు పండిన విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. గోదావరి, కృష్ణా జలాల వాటా కోసం కేంద్ర ప్రభుత్వంతో కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడుతోందని, నీటి అంశాన్ని రాజకీయాలకు వేదికగా మార్చవద్దని సూచించారు.. మరోవైపు మూడు బ్యారేజీల్లో వెంటనే నీటిని నిల్వ చేయాలంటూ బీజేపీ కూడా ప్రజల్లో భ్రమలు కల్పించే ప్రయత్నం చేసిందన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించిన మంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటి నిల్వలను పరిశీలించి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించేందుకు ఈ పర్యటన నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఆగస్టు 1 నుంచి 7 వరకు 'ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు'

**ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**అవగాహన ప్రచార పత్రం ఆవిష్కరణ**



**ఆసిఫాబాద్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను (ఆగస్టు 1 -- 7) పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో శనివారం అవగాహన ప్రచార పత్రాన్ని (పోస్టర్) జిల్లా కలెక్టర్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు పట్టాలని, తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం అత్యంత ఆవశ్యకమని స్పష్టం చేశారు. ఆరు నెలల తర్వాత తగిన పరిపూరక పోషకాహారంతో పాటు కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలు కొనసాగించడం వల్ల పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరిగి, ఆరోగ్యకరమైన ఎదుగుదల సాధ్యమవుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు మరియు కుటుంబ సభ్యులు తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి బిడ్డకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలని పిలుపునిచ్చారు.

**వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు:**

జాతీయ పోషకాహార ప్రచార ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు 1 నుండి 7 వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రదర్శనా ర్యాలీలు, గర్భిణులు-బాలింతల సమావేశాలు ఇంటింటి సందర్శనలు మరియు వ్యక్తిగత సలహా (కౌన్సెలింగ్) కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, పోషణ్ అభియాన్ ప్రతినిధులు, శిశు అభివృద్ధి పథకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సదరం' ప్రక్రియను వేగవంతం చేయాలి: కమిషనర్ దివ్య దేవరాజన్



**ఆసిఫాబాద్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి** దివ్యాంగులకు వైకల్య ధృవీకరణ పత్రాల (సదరం) జారీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సదరం పత్రాల జారీకి పడుతున్న 75 రోజుల సమయాన్ని 30 రోజులకు తగ్గించేలా జిల్లాలు కార్యాచరణ అమలు చేయాలన్నారు. గిరిజన, మారుమూల ప్రాంతాల దివ్యాంగుల కోసం మండల స్థాయిలోనే ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, వారికి రవాణా సౌకర్యానికి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా ఆర్టీసీ-సదరం కేంద్రం పునరుద్ధరణకు ?43 లక్షల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు. దివ్యాంగ చిన్నారులందరికీ 100% సర్టిఫికెట్లు అందేలా చూడాలన్నారు. కలెక్టరేట్ నుంచి హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ.. జిల్లాలోని మారుమూల ప్రాంతాల దివ్యాంగులకు మొబైల్ మెడికల్ టీమ్‌ల ద్వారా సేవలు చేరువ చేస్తామని, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డిపిఎం రామకృష్ణ, ఆసుపత్రి పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## జూలై నెల 29వ తేదీన సాయంత్రం ఇంటి నుండి వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాని బట్టు లింగయ్య ఆచూకీ కోసం

**కుటుంబ సభ్యులు బంధువులు,పరిసర ప్రాంతాల్లో గాలించి నప్పటికీ దొరక లేదు**

**సదరు వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి:**

**సిర్పూర్ (టి) ఎస్ఐ.డి సాగర్:**



**ఆగస్టు 1,సిర్పూర్(టి) కాని స్టైన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని శివపూర్ కు చెందిన బట్టు లింగయ్య (65) జూలై 29వ తేదీ రోజున సాయంత్రం కిరాణా సామాను కొనుగోలు చేయ దానికి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో పరిసర ప్రాంతాల్లో గాలించి నప్పటికీ ఆచూకీ లభించలేదు. సదరు వ్యక్తి తెల్లాంగి,తెల్లదోతి ధరించి 5 ఫీట్ల ఎత్తు10 అంగులాలు చామన చాయ రంగు కలిగి ఉంటాడని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాగర్ తెలిపారు.సదరు వ్యక్తి తెలుగు, మరాఠి, హిందీ, భాషలు మాట్లాడతారని అన్నారు. సదరు వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సిర్పూర్ (టి) పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని సిర్పూర్ (టి) ఎస్ఐ డి.సాగర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మద్యం రవాణాపై భీమారం పోలీసుల ఉక్కుపాదం

**2.15 లక్షల విలువైన మద్యం, టాటా సుమో స్వాధీనం -- డ్రైవర్ పరారీ**



**మంచిర్యాల, 1,ఆగస్టు (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో భారీ మొత్తంలో అక్రమ మద్యం పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు రూ.2.15 లక్షల విలువైన మద్యం, దానిని తరలిస్తున్న టాటా సుమో వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకోగా, డ్రైవర్ వాహనాన్ని రోడ్డుపక్కన వదిలేసి పరారయ్యాడు. భీమారం ఎస్సై ఎ. రాజేందర్ సిబ్బందితో కలిసి శనివారం మధ్యాహ్నం అవడం ఎక్స్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ ఎం ఎచ్ -34 ఎం 9927 గల టాటా సుమో గోల్డ్ వాహనం చెన్నూర్ వైపు నుంచి వచ్చింది. పోలీసులు వాహనాన్ని ఆపేందుకు సంకేతాలు ఇవ్వగా, డ్రైవర్ ఆగకుండా వేగంగా వెళ్లిపోవడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంటాడారు. ఈ క్రమంలో భీమారం మండలం పోలంపల్లి గ్రామ శివారులో జాతీయ రహదారి--63పై బస్‌స్టాప్ సమీపంలో వాహనాన్ని రోడ్డుపక్కన వదిలి డ్రైవర్ పరారయ్యాడు. అనంతరం పంచుల సమక్షంలో వాహనాన్ని తనిఖీ చేయగా, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ 120 సీసాలు, రాయల్ స్టాగ్ విస్కీ 108 సీసాలు, హేవర్డ్స్ 5000 బీర్ 216 టిన్లు లభించాయి. స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం విలువ రూ.2,15,100గా అధికారులు అంచనా వేశారు. మద్యం, టాటా సుమో వాహనాన్ని భీమారం పోలీస్ స్టేషన్‌కు తరలించి, తెలంగాణ ఎక్సైజ్ చట్టం--1968లోని సెక్షన్ 34(ఎ) కింద సుమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరారీలో ఉన్న వాహన డ్రైవర్ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని భీమారం ఎస్సై ఎ. రాజేందర్ తెలిపారు.

# ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందించాలి

**ఉపాధ్యాయులకు బోధనా నైపుణ్యాలు అత్యవసరం**

**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు**






**ఆసిఫాబాద్, ఆగస్టు 1 ప్రజా జ్యోతి** గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు పిలుపునిచ్చారు.శనివారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ బాలికల క్రీడా పాఠశాలలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహించిన 5 రోజుల శిక్షణా కార్యక్రమ ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ... ఉపాధ్యాయులు కాలానుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ఆధునిక బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శిక్షణలో పొందిన విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి విద్యార్థుల అభ్యాస ఫలితాలను పెంపొందించాలన్నారు. ప్రతిభను వెలికితీసేలా బోధన ప్రతి విద్యార్థిలో దాగున్న ప్రతిభను వెలికితీసేలా ఉపాధ్యాయుల బోధన ఉండాలని పీఓ పేర్కొన్నారు. కేవలం సబ్జెక్టులకే పరిమితం కాకుండా పఠనం, రచన, గణిత నైపుణ్యాలతో పాటు విద్యార్థులలో విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. విద్యార్థి కేంద్రిత బోధనా విధానాలను అనుసరించడం ద్వారానే విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని, ఐటీడీఏ అమలు చేస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులకు సబ్జెక్టు పరిజ్ఞానంతో పాటు ఆధునిక బోధనా నైపుణ్యాలు, విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసే పద్ధతులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు (డీడీ) జాదవ్ అంబాజీ, ఉప విద్యాధికారి (డిప్యూటీ ఈవో) గోడం చందన్, పి.ఎం.ఆర్.సి. ఎ.పి.ఎం. ఓ. పూర్క ఉద్ధవ్, మంచిర్యాల ఎ.పి.ఎం.ఓ. లక్ష్మయ్య, జి.సి.డి.ఓ. కొట్నాక శకుంతల, జిల్లా క్రీడల అధికారి మాడావి శేఖు, కోర్సు డైరెక్టర్ కోడెం రవీందర్, పలువురు ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, రెండు జిల్లాల ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించిన,జిల్లా ఎస్పీ నితికా పంత్

**వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**పెన్‌గంగ, ప్రాణహిత నదుల ఉధృతిపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా:**

**వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలకు అనుమతి ఇవ్వొద్దు,అధికారులకు జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాలు:**

**ఆగస్టు1, సిర్పూర్ (టి) కానిస్టైన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతరాష్ట్ర సరిహద్దులో ఉన్న వెంకట్రావుపేట్ వంతెన, పారిగాం ప్రాంతాలను అదేవిధం గా కౌటాల మండలం లోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత నది ప్రవాహాన్ని డీఎస్పీ వహీదుద్దీన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బందితో కలిసి సందర్శించి జిల్లా ఎస్పీ నీతికపత్, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నీతికపత్ మాట్లాడుతూ జిల్లాల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పెనుగంగా ప్రాణహిత కదులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పెన్‌గంగ, ప్రాణహిత నదుల ఉధృతి దృష్ట్యా జిల్లా పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని రకాల ముందస్తు భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోప్‌లు, లైఫ్ బాయ్‌లు, లైఫ్ జాకెట్లు తదితర అత్యవసర రక్షణ సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.వరద ఉధృతి పూర్తిగా తగ్గిన తర్వాత మాత్రమే వాహనాలు, ప్రజల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే నదులు, వాగుల వద్దకు వెళ్లకుండా, ముఖ్యంగా చేపల వేట కోసం నదిలోకి దిగే సాహసం చేయవద్దని, భారీ వరద ఉధృతి నేపథ్యంలో పడవలు నడపరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, అధికారుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఈ పరిశీలనలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.














## విద్యా రంగంలో భాగస్వామ్యం, సాంస్కృతిక అనుబంధం భారత్-ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు మరితంగా బలపడుతుంది ల

### ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి జులైన్ హిల్

**విజయవాడస్టఫ్:** ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు, విద్యా రంగంలో భాగస్వామ్యం, సాంస్కృతిక అనుబంధం మరితంగా బలపడుతుందని ఆస్ట్రేలియా విద్యా శాఖ సహాయ మంత్రి జులైన్ హిల్ అన్నారు. శనివారం నోవోటెల్ లో ది యునివర్సిటి ఆఫ్ వెస్ట్రన్ ఆస్ట్రేలియాకు విమెన్స్ మధ్య విద్యా, పరిశోధనలపై ఎంఒయుల జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ఆతిథ్యానికి, ఆత్మీయ స్వాగానికి ధన్యవాదాలు తెలిపారు. ఎయిర్‌పోర్టులో మంత్రులు నారా లోకేష్, వాసంశెట్టి సుభాష్ కలవడం మరియు వారితో జరిపిన రాత్రి చర్చలు ఎంతో సంతృప్తినిచ్చాయని పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలో వేగంగా పెరుగుతున్న విదేశీ జనాభాలో భారతీయులు ముందంజలో ఉన్నారని, ఆస్ట్రేలియా మొత్తం జనాభాలో వీరు 4% కంటే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. అనేక మంది తెలుగు కుటుంబాల పిల్లలు ఆస్ట్రేలియాలో వారాంతాల్లో తమ మాతృభాష అయిన 'తెలుగు' నేర్చుకోవడానికి తరగతులకు హాజరవుతున్న తీరును ఆయన ప్రశంసించారు.

## హైడ్రా అభివృద్ధి చేసిన.. ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ

### వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు

**హైదరాబాద్ :** హైడ్రా పునరుద్ధరించిన ఉప్పల్ నల్ల చెరువు జలకళను సంతరించుకుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉప్పల్ నల్లచెరువు వరద నీరుతో నిండింది. భారీ మొత్తంలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురికి కూపంగా మారిన ఈ చెరువును హైడ్రా పునరుద్ధరిస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ క్రమంలో వర్షాలు పడినప్పుడు వరద నీరు చెరువులోకి చేరేలా.. తక్కువ మొత్తంలో పారే మురుగు నీరు బైపాస్ చేసిన కాలువలోంచి బయటకు పోయేలా కాలువలను హైడ్రా అభివృద్ధి చేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు ఎగువున ఉన్న ప్రాంతాలు నీట మునగకుండా వరదనీరు నల్లచెరువుకు చేరింది. ఉప్పల్ నల్లచెరువులో 10 ఎకరాలకు పైగా ఆక్రమణలు తొలగించి 70 ఎకరాల వరకు విస్తరించిన విషయం విదితమే. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ చెరువును సమగ్రంగా అభివృద్ధి చేస్తోంది

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ

పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం

నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు

భూముల ధరల సవరణతో స్టాంప్స్ ఉ రిజిస్ట్రేషన్ల ఆదాయం 20% వరకు పెరుగుదల

త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం

కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల ఫైనల్ బిల్లులు చెల్లిస్తాం

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఉ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు.

## ప్రియుడి మర్మాంగాన్ని కోసిన మహిళ

**అనంతపురం :** అనంతపురం నగరంలోని డ్రైవర్స్ కాలనీలో దారుణ ఘటన చోటుకేంది. సురేష్ అనే యువకుడి సునీత అనే మహిళ మర్మంగాన్ని కోసేసింది. డ్రైవర్స్ కాలనీలో నివాసం ఉంటున్న సునీతతో బాధితుడు సురేష్ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. తరువాత సురేష్ సునీత కూతురుపై కన్నేసాడు. కూతురుతో అసభ్యంగా ప్రవర్తించిన సురేష్ పై సునీత రగిలిపోయింది. సురేష్ కాళ్లు చేతులు కట్టేసి మర్మంగాన్ని కోసేసింది. బాధితుడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో వివిధ పోలీసు పోస్టుల నియామకానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తుల షెడ్యూల్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది. నిరుద్యోగ అభ్యర్థుల నుంచి ఆగస్టు 19 నుండి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు స్పష్టం చేసింది. అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని అభ్యర్థులకు సూచించిందితెలంగాణలో మొత్తం 7,437 పోలీస్ పోస్టుల భర్తీ ప్రక్రియను చేపడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) బుధవారం నోటిఫికేషన్లను విడుదల చేయడం తెలిసిందే. ఇందులో భాగంగా పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖలకు చెందిన ఖాళీల భర్తీ కోసం నాలుగు వేర్వేరు ప్రకటనలను బోర్డు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి పోస్టులే అధికంతఃణ నియామక ప్రక్రియలో అత్యధికంగా కానిస్టేబుల్, సమాన స్థాయి పోస్టులే ఉన్నాయి. మొత్తం ప్రకటించిన ఖాళీలలో దాదాపు 7,000 వరకు పోస్టులు కానిస్టేబుల్ స్థాయికి చెందినవే ఉన్నాయి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి అభ్యర్థులు సన్నద్ధం కావాలని బోర్డు తెలిపింది.పోలీస్ విభాగం.. పోస్టుల సంఖ్య- సివిల్ ఎస్సై: 148- ఏఆర్ ఎస్సై: 14- టీజీఎస్పీ ఏఆర్ ఎస్సై: 12- ఎన్ఆర్ఈఆర్ సీపీఎల్ ఎస్సై: 3- ఫింగర్‌ప్రింట్ బ్యూరో ఏఎస్సై: 23- సివిల్ కానిస్టేబుల్: 3,697- ఏఆర్ కానిస్టేబుల్: 1,052- ఎన్ఆర్ఈఆర్ సీపీఎల్ కానిస్టేబుల్: 24- కానిస్టేబుల్ (డ్రైవర్) పిటీఓ: 20- కానిస్టేబుల్ (మెకానిక్) పిటీఓ: 7

## కామన్వెల్త్ క్రీడల్లో భారత్‌కు మరో రెండు బంగారు పతకాలు

**న్యూ ఢిల్లీ :** కామన్ వెల్త్ క్రీడల్లో భారత్ కు మరో రెండుబంగారు పతకాలు లభించాయి.

మహిళల బాక్సింగ్ లో ప్రీతి పవార్ కు గోల్ మెడల్ దక్కింది. 54 కేజీల బాక్సింగ్ విభాగంలో ప్రీతి పవార్ కు స్వర్ణం లభించింది. పారా షాట్ పుట్ కు సోమన్ రానాకు కుడా బంగారు పతకం లభించింది. 13.40 మీటర్లు దూరం రానా విసిరాడు. ఇప్పటివరకు భారత్ ఖాతాలో 25 పతకాలు దక్కాయి.

## కూలిన ప్రాజెక్టుల మరమ్మతులకు నిపుణుల నివేదికలకే ప్రాధాన్యం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కూలిన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పక్షపాతం లేదని సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, అంతర్జాతీయ నిపుణుల సంస్థలు సమర్పించిన సాంకేతిక నివేదికల ఆధారంగానే మరమ్మతులు చేపడతామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ఆనకట్టలు, ప్రాజెక్టులు ఆరు దశాబ్దాలు పూర్తయినా ఇప్పటికీ దృఢంగా నిలిచి సేవలందిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మూడు ప్రధాన ప్రాజెక్టులు కొద్ది సంవత్సరాలకే దెబ్బతిని, నిర్మాణ నాణ్యతపై తీవ్ర సందేహాలు తలెత్తాయని విమర్శించారు.ప్రజాధనాన్ని కాపాడుతూ, నిపుణుల సూచనలకు అనుగుణంగా దెబ్బతిన్న ప్రాజెక్టులను పునరుద్ధరిస్తామని, ఈ ప్రక్రియలో రాజకీయాలకు తావు ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## లోన్వెల్లి గ్రామానికి చెందిన బెండారి పితంబర్ (53) వ్యవసాయ షెడ్డు పైకప్పులోని ఇనుప పైపుకు నైలాన్ తాడు తో ఉరి వేసుకొని మృతిచెందిన ఘటనపై

### మృతుడి భార్య బెండారి పవిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం సిర్పూర్ (టి) ఎస్ఐ,డి. సాగర్:

**ఆగస్ట్ 1,సిర్పూర్ (టి) కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని లోన్వెల్లి గ్రామానికి చెందిన బెండారి పితంబర్ (53) ఇంటి ప్రక్కన ఉన్న వ్యవసాయ క్షేత్రంలోని షెడ్డు పై కప్పులోని ఇనుప పైపుకు నైలాన్ తాడుతో ఉరి వేసుకుని మృతి చెందిన ఘటనపై మృతుడి భార్య బెండారి పవిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని సిర్పూర్ (టి)ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిర్పూర్ (టి)ఎస్ఐ,డి. సాగర్ తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాగర్ తెలిపిన వివరాల ప్రకారం లోన్వెల్లి గ్రామానికి చెందిన మృతుడు బెండారి పీతంబర్ భార్య బెండారి పవిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమె ఎస్సై సాగర్ కు తెలిపిన వివరాల ప్రకారం తన భర్త బెండారి పీతాంబర్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం తాగించేవాడని జూలై 31వ తేదీ రోజున వ్యవసాయ క్షేత్రం నుంచి ఇంటికి వచ్చి భోజనం చేసిన అనంతరం కడుపునొప్పి ఉందని చెప్పి మాత్ర వేసుకుని నిద్రపోయాడని ఆగస్టు1, శనివారం రోజున ఉదయం సుమారు 6 గంటల సమయంలో నిద్ర లేచి చూడగా భర్త బండారి పితంబర్ ఇంట్లో కనిపించకపోవడంతో ఆచూకీ వెతకగా తన ఇంటి పక్కనే ఉన్న వ్యవసాయ షెడ్డు పైకప్పులోని ఇనుప పైపుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని వేలాడు తూ కనిపించాడని పేర్కొంది. వెంటనే కుటుంబ సభ్యులు తాడును విప్పి క్రిందకు దించి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించినట్లు ఆమె ఫిర్యాదులు తెలిపారని ఎస్సై సాగర్ అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి. సాగర్ తెలిపారు. మృతుడి భార్య తన ఫిర్యాదులో ఎవరిపై అనుమానం వ్యక్తం వేయలేదని ఎస్సై సాగర్ తెలిపారు. పోస్టుమాస్టం నివేదిక అదేవిధంగా దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అంశాలను పరిగణ లోకి తీసుకొని వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటా మని ఎస్సై డి.సాగర్ తెలిపారు.

## నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమో

### ప్రభుత్వ జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం పొందిన వ్యక్తి అరెస్ట్

**కరీంనగర్ :** కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు నకిలీ విద్యార్హత ధ్రువపత్రాన్ని ఉపయోగించి పై స్థాయి ప్రభుత్వ ఉద్యోగం పొందిన వ్యక్తిని అరెస్ట్ చేశారు.విచారణలో నిందితుడు నలిగేటి తిరుపతి, తండ్రి గంగయ్య, వయస్సు 33 సంవత్సరాలు, తిప్పయ్యపల్లి గ్రామం, కొడిమ్యాల్ మండలం, జగిత్యాల జిల్లా నివాసి అని, గతంలో ఇతను ఎఃఖీంగా పనిచేశాడు. జగిత్యాల జిల్లా పెగడపల్లి తహసీల్దార్ కార్యాలయం లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ, ప్రస్తుతం గొల్లపల్లి తహసీల్దార్ కార్యాలయానికి అటాచ్‌మెంట్‌పై విధులు నిర్వహిస్తున్నాడు.విచారణలో నిందితుడు తాను డిగ్రీ పూర్తి చేయకపోయినప్పటికీ, భవిష్యత్తులో ఉన్నత ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే ఉద్దేశంతో తన భార్యకు చెందిన డిగ్రీ లాంగ్ మెమోను ఆధారంగా తీసుకొని, అందులో తన పేరు, తండ్రి పేరు, రోల్ నంబర్ తదితర వివరాలను మార్చి నకిలీ కలర్ జిరాక్స్ డిగ్రీ మెమో తయారు చేసుకున్నట్లు అంగీకరించాడు.తదనంతరం ప్రభుత్వం VF+/VFO వ్యవస్థను రద్దు చేసి, విద్యార్హతల ఆధారంగా ఉద్యోగాల కేటాయింపు చేపట్టిన సమయంలో, అప్పటికే ఎఃఖీంగా పనిచేస్తున్న నిందితుడు సదరు నకిలీ డిగ్రీ మెమోను సమర్పించి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని పొందినట్లు విచారణలో వెల్లడైంది.